ఆంధ్ర సచిత్ర వారపత్రిక
—: చందా రేట్లు :—
విడి ప్రతి ... రు. 0-30 పై.
6 నెలల చందా ... „ 7-80 పై.
సంవత్సర చందా ... „ 15-60 పై.
భారతి
విడి ప్రతి ... రు. 1 00
6 నెలల చందా ... „ 6 00
సంవత్సర చందా ... „ 12 00

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 302043
FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం 51 : సంచిక 177
మంగళవారం 29-9-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు : 8 పైసలు

File Copy
Dept. of Information and Public Relations, Govt. of A.P.

"విశాఖ ఫ్లోర్ మిల్సు" వారి
ప్రజ్ఞతిపెంపొందిన 'నాగలిబ్రాండ్' మైదా, రవ్వా, తత్సంబంధ వస్తువులనే ఎల్లప్పుడు వాడండి
విశాఖ ఫ్లోర్ మిల్సు
GRAMS: FLOUR PHONES OFFICE 740 MILLS 372
ఉల్లాలి సీతారామరాజు రోడ్డు, సూర్యకాలనీ, విశాఖపట్నం-2.

కాశ్మీర్ సరిహద్దున కావాలని ఉద్రుతంగా పాక్ అఘాయిత్యాలు

ఇటీవల వీటిసంఖ్య విపరీతంగా పెరిగిందని రక్షణమంత్రి వివరణ

ఈనెలలోనే ఇప్పటివరకు 163 సంఘటనలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:

ఈ సంవత్సరం జూన్ 21 నుంచి కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దువద్ద సంఘటనలు బాగా అధికమైనాయని, తరచుగా జరుగుచున్నాయని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు. ఉద్రేకపరిస్థితిని ఇనుమడింపచేయడంకోసమే పాకిస్తాన్ ఈ పనులను చేయాలని చేస్తున్నదని గూడా ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు. జూలైవేళలో ఈ రకం సంఘటనలు మరి అధికం అయిపోయినాయి. ఆగస్టులో ఈ సంఘటనల సంఖ్య కొంత తగ్గిందిగాని, ఈ నెలలో తిరిగి పెరిగింది.

"ఈ సెప్టెంబరునెలలో ఇంతవరకు 163 సంఘటనలుదాకా జరిగాయి. ఇవిఅన్నీ అఖ్నూర్, మెంధార్, వాఖిరా, టిత్వాల్, ఊరి, గురాయిస్‌రంగాలలో జరిగాయి.

"పాకిస్తాన్ పాగిస్తున్న ఈ దాడుల మంచి పథకం వేసుకుని పాగించబడుతున్నట్లు తోస్తున్నది. పట్టుదలతోగూడా ఈ దాడులు పాగించబడుతున్నాయి.

"ఈ సెప్టెంబరునెలలో పాగించబడిన దాడులవల్ల పూర్వం ఏ నెలలో జరిగిన దాడుల వల్లగాని జరగనంతటి నష్టం వాటిల్లింది.

"సెప్టెంబరు 1 నుంచి ఈ సంఘటనల ఫలితంగా 37 మంది పౌరులు చనిపోయారు. ఇందులో నల్గురు గ్రామస్థులు. పాక్ గస్తులవారి సంఖ్య 17 గా వుంది. 8 మంది కన్పించడంలేదు.

పాకిస్తాన్‌కు వాటిలిన నష్టాలు ఖచ్చితంగా తెలియరావడంలేదు. కాని మనకు తెలిసినంతవరకు ఈ సంఘటనలలో 72 మంది పాకిస్తానీలు మరణించారు. ఇద్దరు శత్రుగ్రాతులైనారు.

సమితి పరిశీలకులు: ప్రకటనలలో తబ్బీళ్లు

లోక్‌సభలో అధిక్షేపణలు

ఇంతలో సమితి సైనిక పరిశీలకుల పెంపుదల సమస్య విషయమైన లోక్‌సభలో నేడు ఒక చిన్న గలభా జరిగింది. విదేశాంగ వ్యవహారాల శాఖలో సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీ మేనన్ ఒక ప్రకటనలో ఈ పరిశీలకుల సంఖ్యను పెంచాలని భారత్ కోరివుండలేదని అన్నారు. ఈ ప్రకటనవల్ల పలుమంది ప్రతిపక్ష సభ్యులు అధిక్షేపణలు తెల్పారు.

కొంతకాలం క్రిందట ఇదే విషయంపై రక్షణ మంత్రి చెప్పివున్న మాటలకు, ఈ ప్రకటన పూర్తిగావిరుద్ధంగా వున్నదని శ్రీ హేంబారువా అన్నారు.

శ్రీ బారువాను ఈ విషయంలో శ్రీ ఎస్. జి. రంగా, ఇంకా ఇతరసభ్యులు బలపరుస్తూ, ప్రభుత్వం సభకు సరియైన సమాచారాన్ని అందజేయడం లేదని సభావలికి నివేదించారు. శ్రీ బారువాగూడా నివేదించారు.

డా. రాల్ఫ్‌బంచ్ యాత్రా సందర్భాన్ని గురించి ఒక ప్రకటనచేస్తూ, యుద్ధ విరమణ పరిహద్దుల్లో సమితి పరిశీలక బృందాన్ని పెంచవలసిన అగత్యం వున్నట్లు తాను చెప్పినది నిజమేనని రక్షణమంత్రి అంగీకరించారు.

ఈ ప్రకటన ఇట్లా తబ్బీలు పద్ధతిలో వున్నందుకు శ్రీ ఎస్. జి. రంగా అధిక్షేపించారు.

"ఇదేనా ప్రభుత్వం పని చేయవలసిన పద్ధతి?" అని శ్రీ రంగా సభాపతిని ప్రశ్నించారు.

ప్రభుత్వం తన మాట చెప్పాలి అని కోరారు.

సంఘటనలు: భారత్ సూచన

పోతే యుద్ధ విరమణ సరిహద్దులలో జరిగిన కొన్ని సంఘటనలనుగూర్చి వివరించి శ్రీ చవాన్ ఇంకా ఇట్లా చెప్పారు: "పాకిస్తాన్ పాగిస్తున్న ఈ సంఘటనలను గురించి, ఈ యుద్ధవిరమణ పరిహద్దుల అతిక్రమణలను గురించి సమితి పర్యవేక్షకులకు నివేదించాము. ఇటువంటి సాహస చర్యలుపాకిస్తాన్‌కు లాభదాయకంగా పరిణమించేందుకు వీలుకల్గని విధంగా భారతదేశం తగు కట్టుదిట్టాలుచేస్తూనే వుంది. తగుచర్యలు అవలంబిస్తూనేవుంది.

"యుద్ధవిరమణ సరిహద్దులలో ఇటువంటి సంఘటనలు జరక్కుండా నివారించేందుకు ఉభయరాజ్యాలు కలిసి సమాలోచనలు జరుపుకొనడం మంచిదని భారత్‌కు పాకిస్తాన్‌కు ఒక ప్రతిపాదనచేసింది. ఆ ప్రతిపాదనను పాకిస్తాన్ ఆమోదించింది.

"ఉద్రేకాలను రెచ్చగొట్టడానికిగాను పాకిస్తాన్ ఈ సంఘటనలను ఎక్కువచేయడానికి "లెక్కప్రకారం" ప్రయత్నిస్తున్నది. ఎత్తు ప్రకారం ప్రయత్నిస్తున్నది.

"ఉద్రేకాలను రెచ్చగొట్టాలన్న బహిరంగమైన ఉద్దేశంతో ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయి.

"దురదృష్టం కొద్దీ ఇప్పుడు మనం అట్టిపరిస్థితిని, అట్టి దశను ఎదుర్కొంటున్నాము.

కరాచీ జిల్లాలో విద్యార్థి ఉద్యమం

కరాచీ, సెప్టెంబరు 28 : కరాచీజిల్లాలో విద్యార్థి ఆందోళనను పురస్కరించుకొని, స్థానిక అధికారులు జిల్లాలంటా నిన్నటి నుంచి 144 సెక్షన్ ప్రకారం సభలు, ఊరేగింపులపై నిషేధం విధించారు.

విద్యార్థి ఉద్యమంవల్ల శాంతిభద్రతలకు ప్రజల ప్రాణాలకు ప్రమాదంవాటిల్లే పరిస్థితి గోచరిస్తున్నదిగనుక ఈ రకమైన నిషేధపుత్తర్వులను అమలుపరచవలసి వచ్చిందని అధికారులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

సెప్టెంబరు 29 న పాక్ ప్రతిపక్షాలన్నీ "దమనవిధి వ్యతిరేకదినోత్సవాలు" జరుపదలచుకున్నాయి. దానికిముందు ఈ ఉత్తర్వులు జారీకానడం గమనించవలసిన విషయంగా పరిశీలకులు పేర్కొంటున్నారు.

మిల్లు చీరెలు దోవతులు

వచ్చే 15 నుంచి ధరలు ఉత్పత్తి కంట్రోలు

న్యూఢిల్లీ, సెప్టెం 28 : జన బాహుళ్యానికి కావలసిన మిల్లు వస్త్రాలపై ఉత్పత్తి, ధరల కంట్రోలును అక్టోబర్ 15 నుంచీ ప్రవేశ పెట్టటానికి ప్రభుత్వం నిశ్చయించింది.

వాణిజ్యమంత్రి మహాభాయ్ షా ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో ప్రకటించారు. ధోవతులు, చీరెలు, లాంగ్ క్లాత్, చొక్కా గుడ్డ ఈ కంట్రోలు క్రిందికి వస్తాయి. మిల్లులు ఉత్పత్తిచేసే వస్త్రంలో ఎగుమతి అయేదీ, రక్షణావసరాలకు కావలసిందీ పోతే మిగతా దాంట్లో సూటికి నలభై అయిదు వంతులు ఈ రకాలవే.

గురజాల వెళ్లటానికి కాందిశీకుల ప్రయత్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 28: తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన కాందిశీకులు 36 మంది పెద్దవాళ్లు, 38 మంది పిల్లలు నాగార్జున సాగర్ దగ్గరఉన్న బండ్ల క్యాంపులోని కాందిశీక శిబిరాన్ని వదిలిపెట్టి గురజాల వెళ్ళారని, గురజాలలో వారిని అవుచేశారని ప్రభుత్వానికి ఒకవార్త వచ్చింది.

విజయవాడ, ఖమ్మం ప్రాంతాలలో కుంభవృష్టి

తెలంగాణాలో రాకపోకలకు ఆటంకం :

విజయవాడలో పెక్కుప్రాంతాలు జలమయం

విజయవాడ, సెప్టెంబరు 28: విజయవాడ పట్టణంలోను, పరిసరప్రాంతాలలోను నిన్న సాయంకాలంనుంచి విపరీతంగా వర్షం కురుస్తున్నది. గత పన్నెండు గంటలలోను సుమారు 15 దుక్కుల వర్షం పడింది.

పట్టణంలో పల్లపుప్రాంతాలన్నీ జలమయమైనాయి. చాలా రోడ్లమీద మోకాలిలోతు నీరు నిలిచింది. మోటారుకార్లవారు, ఇతరులు చుట్టుమార్గాన ప్రయాణాలు చేస్తున్నారు. నేటిఉదయం ఎనిమిదినుంచి పదకొండుగంటలవరకు కొంత తెరపిఇచ్చింది. కాని చినుకులు పడుతూనే వున్నాయి.

తాలూకా ఆఫీసులోని కొలమానంప్రకారం, 15 చుక్కులవర్షం కురిసినట్టు తెలిసింది. ఈ రోజుల్లో ఇంత భారీ వర్షం ఇదివరకెప్పుడూ పడలేదు.

తాలూకాఆఫీసులోని కొన్నిగదులకు, రైల్వే డివిజన్ ఆఫీసులోని కొన్నిగదులకు వర్షపునీరు ఎక్కింది.

దక్షిణరైల్వేలోని మద్రాసు—వాల్తేరు సెక్షన్‌లో రాకపోకల సౌకర్యాలు, వార్తాసౌకర్యాలు ఆగిపోయినట్టు ఇంతవరకు వార్తరాలేదు.

ఖమ్మంలో రాకపోకలు బంద్

ఖమ్మం, సెప్టెంబర్ 28: గతరాత్రినుంచి ఇక్కడ కుంభవృష్టి కురుస్తున్నది. నదులన్నీ పొంగినవి. రిజర్వాయర్లు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నవి. పెక్కుమట్టికొంపలు కూలిపోయాయి.

అనేకచోట్ల రైలువట్టాలమీదకూడా నీరు ప్రవహిస్తున్నది. హైదరాబాదు—పూరీ ప్యాసింజరు గంగినేనివద్ద ఆగిపోయింది. 338 నెంబరు ప్యాసింజరు విజయవాడలో నిలిపివేశారు. దోర్నకల్లు—విజయవాడమధ్య, ఖమ్మం—మధిరమధ్య రోడ్లమీద రాకపోకలుకూడా నిలిచిపోయాయి.

(పి. టి. ఐ)

గుంతకల్లుకు ఆహార మంత్రి శ్రీ బలరామిరెడ్డి ప్రయాణం

కాల్పులగూర్చి పరిస్థితిని తెలుసుకోడానికి: న్యాయవిచారణ జరిపించాలని శ్రీ తెన్నేటి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 28 :

గుంతకల్లు సంఘటననుగూర్చి పరిస్థితిని స్వయముగా తెలుసుకోవడానికి ఇవ్వాళ రాత్రి బయలుదేరి గుంతకల్లు వెడుతున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ, ఆహారశాఖ మంత్రి శ్రీ బలరామిరెడ్డి 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి చెప్పారు.

గుంతకల్లు, మార్కాపురం సంఘటనలు విచారకరమైనవనీ, తాము వివరాలుగూర్చి తెలుసుకుంటున్నామని శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

తాము ఈ ఉదయము అనంతపురంజిల్లా కలెక్టరుతో మాట్లాడామనీ, పోలీసు ఇన్స్పెక్టరు జనరల్‌నుంచి మార్కాపురం సంఘటన వివరాలు, ప్రస్తుత పరిస్థితినిగూర్చి నివేదిక అడిగామనీ శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

న్యాయవిచారణ సంఘాన్ని వేయాలి

మార్కాపురం, గుంతకల్లు కాల్పులను గూర్చి న్యాయవిచారణ సంఘాన్ని నియమించాలనీ, ఎక్కడ ఎప్పుడు కాల్పులు జరిగినాన్యాయవిచారణ సంఘము నియమించబడాలనేది అంగీకరించబడిన సంప్రదాయమని శ్రీ తెన్నేటి విశ్వనాథము గుంతకల్లు, మార్కాపురం కాల్పులనుగూర్చి చెప్పారు.

అనేక ధాన్యాల పరిస్థితి సర్వత్రా అతి పరిక్షరముగానే వున్నదని, నిన్న తాము నిర్మల్‌లో విచారించగా బస్తా రు 92 లకు దియ్యము కొనవలసి వస్తోందని కొందరు చెప్పారని, యీ పరిస్థితి మారాలని శ్రీ విశ్వనాథము అన్నారు.

సోవియట్ యూనియన్, ఐర్లాండ్‌దేశాలలో పర్యటించి, రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్ ఈ 27 వ తేదీ ఉదయం న్యూఢిల్లీకి తిరిగి వచ్చారు. ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, తదితర ప్రముఖులు ఆయనకు స్వాగతం చెప్పారు. విమానాశ్రయంలో తమను కలుసుకున్న పత్రికావిలేఖరులతో డా. రాధాకృష్ణన్ ముచ్చటిస్తున్న దృశ్యం.

గుడివాడలో పెద్దప్రేలుడు: ఒకరి మృతి: ఇద్దరికి అంగవైకల్యం

11 మందికి స్వల్పగాయాలు: ముఖ్యమంత్రి ప్రభృతులకు ప్రమాదం తప్పినవైనం: రజితోత్సవాలు రద్దు

(స్వకీయవిలేఖరి) గుడివాడ, సెప్టెంబరు 27 :

వైభవంగా జరుగవలసిన పురపాలకసంఘ రజతోత్సవాలు ఒక దురదృష్టకరమయిన సంఘటన ఫలితంగా వాయిదా వేయవలసివచ్చింది. ఉత్సవాలలో పాల్గొనడానికివచ్చిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు ఊరేగింపుకు ముందు కారులో వెడుతుండగా ఆ కారుకు కొద్దిదూరంలోనే టపాకాయలు ప్రేలి ఒకరి ప్రాణాలు బలిగొన్నవి. ఇంకొకరికి రెండు కాళ్లు కాగిపోయాయి. మూడవ వ్యక్తికి ఒక కాలు పనికిరాకుండాపోయింది.

చనిపోయిన వ్యక్తి పేరు వెంకట్రావు పైడయ్య, మిగతా ఇద్దరిపేర్లు కానుమిల్లి వెంకట్రాజు, కందుల సూర్యనారాయణ అని తెలిసింది. ఒకస్త్రీ, ఇద్దరు బాలికలు సహా మరో 11 మందికి స్వల్ప గాయాలైనాయి. కాళ్లుపోయినవారి కుటుంబాలకు చేయి రూపాయి వంతున, గాయపడినవారికి రు. 250 వంతున ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెంటనే ప్రకటించారు. ఫోనులో బందరుకు ఏలూరుకు కబురు చేసి పెద్దవైద్యులను వెంటనే రప్పించారు. గాయపడినవారిలో కొందరిని స్థానిక ఆస్పత్రులలోను, మరి కొందరిని బందరు ఆస్పత్రిలోను చేర్పించారు.

విజయవాడకు తిరిగి వెళ్లేముందు ముఖ్యమంత్రి విలేఖరులతో మాట్లాడుతూ ఇది చాలా దురదృష్టకరమయిన సంఘటన అంటూ తమ విచారాన్ని బాధను వ్యక్తంచేశారు. తమ కారునుకన్న కాస్తముందుకు సాగికుంటే తాము, శ్రీయుతులు ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ బ్రహ్మయ్య, కూడా ప్రమాదానికి గురియై వుండేవారమని చెప్పారు:

ఆపరేషన్లు జరుగుతుండగా ఈ నలుగురూ కూడా యథాశక్తి సేవచేశారు. పైడయ్య ఆపరేషన్ సమయంలోనే చనిపోయాడు. గాయపడినవారికి చికిత్సగావించిన వైద్యులలో శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ సి. ఎస్. రావు, శ్రీ ఎ. నాగయ్యరావు, శ్రీ కె. ఎస్. ఎన్. మూర్తి, లేడీ డాక్టర్ సత్యవేదం, శ్రీ బి. సుబ్బన్నాచారి ప్రభృతులు కలరు.

సంఘటన వివరాలు

ప్రభుత్వానికి గుడివాడ సంఘటననుగురించి వచ్చిన నివేదికలో ఈ వివరాలు ఉన్నవి:

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న మధ్యాహ్నం రెండున్నర గంటలకు విజయవాడనుంచి గుడివాడకు పురపాలకసంఘ రజతోత్సవాలకు పురపాలక సంఘాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య కారులో బయల్దేరారు. వెనుకసీటులో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శాసన పరిషత్తు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి గారలు, ముందు సీట్లో శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, సెక్యూరిటీ ఆఫీసరు కూర్చుని ఉన్నారు. ఈ కారువెనుక కలెక్టరు కారు, పోలీసు సూపరింటెండెంటు కారు, ఇంకా ఇతరుల కార్లుకూడా ఉన్నాయి. ముఖ్యమంత్రి ఉన్నకారు గుడివాడ రోటరీక్లబ్ ప్రాంతాలకు వచ్చి చేరింది. అక్కడ కట్టిఉన్న స్వాగత తోరణస్తంభాలదగ్గర ఔట్లు ప్రేల్చడానికి రోటరీ క్లబ్‌వారు పురపాలకసంఘం అనుమతి తీసుకున్నారు. అక్కడ వారు వచ్చిన ప్రదేశానికి సరిగా 10 గజాలదూరంలో ఔట్లు ప్రేల్చే సందర్భంలో ఈ ప్రేలుడు జరిగింది. దాని ఫలితంగా శ్రీ వెంకట్రామయ్య అనే ఆయనకు రెండుకాళ్ళూ తెగినవి. పైడయ్య అనే మరొక వ్యక్తికి ఒక కాలు తెగినది. 14 మందికి గాయాలు తగిలినవి. వెంటనే గాయాలు తగిలినవారిని స్థానిక ఆస్పత్రిలో చేర్చారు. ముఖ్యమంత్రి ప్రభృతులు గాయపడ్డవారిని ఆస్పత్రిలో పరామర్శించారు.

'ఆ తరువాత పైడయ్య గాయాల ఫలితముగా అనుపత్రిలో మరణించాడు.

17.61 కారెట్ల తూకంగల వజ్రం

నంతా, సెప్టెంబరు 28 : మధ్యప్రదేశ్‌లోని వన్నాగనులలో 17.61 కారెట్ల తూకంగల పెద్దవజ్రం లభించింది.

ఆగస్టు 27 న గూడా ఈ గనులలో ఒక పెద్దవజ్రం దొరికిందిగాని, దానిబరువు ఇంత లేదు. 16,90 కారెట్లు మాత్రమే ఉంది.

కెనెడీ హత్యోదంతం

'పనికిరాని పత్రం'-వారెన్ నివేదికపై రస్సెల్ విమర్శ

బయటపడవలసిన 'నిజం' ఇంకా ఎంతో ఉన్నదని బ్రిటిష్ తత్వవేత్త ఉద్ఘాటన

లండన్, సెప్టెంబరు 28 :

కెనెడీ హత్యపై వారెన్ కమీషన్ నివేదికలోఎందుకూ పనికిరాని పత్రమనీ, అటువంటిదానిని తయారుచేసిన వారు నిజంగా సిగ్గుపడాలనీ బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ విమర్శించారు.

నివేదిక నిర్ణయాలు చూస్తే కమీషన్‌కు అసలు నిజం కనుగొనాలనే ఆసక్తిలేదనీ, అది నిజాయితీతో వ్యవహరించలేదనీ స్పష్టమవుతోందనికూడా ఆయనన్నారు.

అధ్యక్ష భవనం, ఫెడరల్ దర్యాప్తు సంస్థ, కేంద్ర రహస్య సమాచార సంస్థ, తదితర ప్రభుత్వ శాఖల గల ఆధార సాధన సంపత్తి అందుబాటులో వున్నప్పటికీ ఈ కమీషన్ ఈ హత్య గురించి వున్న అనుమానాలను నివర్తి చేయలేకపోవటం విచారకరమని ఆయన అన్నారు.

వైద్య సంబంధమైన సాక్ష్యం మార్చివేయబడింది. హత్యను గురించి అధికార వర్గాల కథనం మూడు విధాలుగా, పరస్పర విరుద్ధంగా వుంది. ఆస్వాల్డ్ గన్నీ పాకెట్ టిస్పిట్‌ను హత్య చేశాడన్న వార్త టిస్పిట్ కాల్చబడటానికి 20 నిమిషాలకంటే ముందే వ్యాపింపచేయబడింది. డల్లాస్ అధికారులు ఒక వృత్తాంతాన్ని సృష్టించారు. ప్రత్యక్ష సాక్షులను విచారించలేదు. గుళ్ళు ఎన్ని అనే విషయంలో కూడా అబద్ధాలు ప్రచారమైనాయి. ఈ అంశాలన్నీ న్యూయార్కు లాయరు మార్క్‌వేన్ సాక్ష్యంవల్ల ధృవపడినాయి. ఇవన్నీ కూడా కెనెడీ హత్యకు కుట్ర జరిగిందనే సూచిస్తున్నాయి.

అయినా ఈ కమీషన్ ఇంకెవరి ప్రమేయం లేకుండా ఆస్వాల్డ్ ఒక్కడే 'హంతకుడు' అని తేల్చింది.

ఈ కమీషన్‌లో దర్యాప్తు సంస్థలకు సన్నిహితులైనవారు సభ్యులుగా వున్నారు. న్యాయంగా వారికి అందులో స్థానం వుండరాదు. వారు ఈనివేదికలోని అంశాలను ముందే బయటపెడుతూ వచ్చారు.

ఈ విషయాలనుబట్టి ఈ కమీషన్ వ్యవహారాన్ని వెనుక రష్యాలో ట్రాట్స్కీ అనుచరులపైనా, ఫ్రాన్సులో డ్రీఫస్‌పైనా జరిపిన విచారణలతో శ్రీ మార్క్‌వేన్ పోల్చి వుండటం సమంజసమేనపిస్తోంది. ఈ హత్య గురించి ప్రజలకు తెలియవలసింది ఇంకా ఎంతో మరుగుపడి వున్నదనేది స్పష్టం. అది బయటకువచ్చి, కెనెడీని నిజంగా హత్యచేసినవాడెవరో వెల్లడి అయేదాకా మేము మాకు తెలుస్తూవుండే విషయాలను వెల్లడిస్తూనే వుంటాము అని శ్రీ రస్సెల్ ప్రకటించారు.

కెనెడీ హంతకుడెవరో కనుగొనేందుకు శ్రీ రస్సెల్ అధ్యక్షతన బ్రిటన్లో ఒకసంఘం ఏర్పడి పనిచేస్తున్న సంగతి తెలిసిందే.

రాబర్టు కెనెడీ సంతృప్తి

అయితే కెనెడీ సోదరుడు, మాజీ న్యాయమంత్రి అయిన రాబర్ట్ కెనెడీ వారెన్‌కమీషన్ విచారణ కూలంకషంగా జరిగిందని తమకు తృప్తి కలిగిందన్నారు. ఆస్వాల్డ్ తమ అన్నగారిని చంపాడని తమ విశ్వాసమన్నారు.

10 మాసాల దర్యాప్తుపై తయారైన వారెన్‌కమీషన్ నివేదిక 816 పేజీలలో 2,96,000 మాటలలో వుంది. కమీషన్ 552 మందిని విచారించారు. ఫెడరల్ దర్యాప్తుసంస్థా, రహస్య సమాచారసంస్థా 27,000 ఇంటర్వ్యూలు జరిపి, 30,000 పేజీల నివేదికలను కమీషనుకు అందజేశారు.

అధ్యక్షుణ్ణి కాపాడవలసిన బాధ్యతకల రహస్యదళం తగువిధంగా వ్యవహరించలేదని ఈ కమీషన్ విమర్శించింది. కెనెడీ ఊరేగింపు వెళ్ళే మార్గంలో ఏ భవనం తిని ఈ దళం ముందుగా సోదా చేయలేదనీ, అధ్యక్షునికి హాని కలిగించగల వారిని గుర్తించటానికి ముందుగాయత్నం ఏమీ చేయలేదనీ కమీషన్ పేర్కొన్నది.

ఫెడరల్ బ్యూరో సంస్థకూడా ఆస్వాల్డ్‌నుగురించి తమవద్ద ఎంతో సమాచారం వున్నప్పటికీ రహస్యదళానికి ముందుగా అందజేయలేదనీ, అందజేసివుంటే ఆదళం మరి కొంత జాగ్రత్త వహించి వుండవచ్చుననీ కమీషన్ పేర్కొన్నది.

అధ్యక్షుడు గానీ, ఉపాధ్యక్షుడుగానీ హత్యజేయబడినప్పుడు దానిని ఫెడరల్ నేరంగా పరిగణించాలనీ, అప్పుడు నేరం ఎక్కడ జరిగినా, ఫెడరల్ అధికారులు దర్యాప్తుచేసి, దోషిని పట్టుకొనటానికీ, అభియోగం నడపటానికీ అవకాశం వుంటుందనీ కమీషన్ సిఫార్సుచేసింది. ప్రస్తుతం అటువంటి సావకాశంలేదు.

కెనెడీ చెప్పిన ప్రకారమే హత్య జరిగిన వైనం

కెనెడీ హత్య, అది జరిగిన రోజు ప్రొద్దున మాటల సందర్భంలో ఆయన చెప్పినప్రకారమే జరిగినట్లు ఈ వివేదికలో ఉదహరించబడింది.

1963 నవంబరు 22 న డల్లాస్‌కు బయలుదేరేముందు అధ్యక్షుడు కెనెడీ ఫోర్ట్ వర్త్‌లోని హోటల్‌లో తమ భార్యతోనూ, వైట్ హౌస్ సిబ్బందిలోని కెన్నెత్ ఓడోన్నెల్‌తోనూ మాట్లాడుతూ, అధ్యక్షుడు పూర్తిగేంపుగా వెడుతున్నప్పుడు ఆయనను చంపటం అంత కష్టంకాదన్నారట. ఎత్తయిన భవనంనుంచి టెలిస్కోపిక్ రైఫిల్‌తో కాల్చితే ఎవ్వరూ అడ్డువడజాలరని అన్నారట. కెనెడీ హత్యసరిగ్గా ఆరీతిగానే జరిగింది. శ్రీ ఓడోన్నెల్ ఈ విషయాన్ని కమీషనుకు తెలియజేశారు.

వెకేన్సీ ఎందుకు చంపాడనేది నిర్ధారణగా చేయటానికి వీలులేకపోయినా ఆస్వాల్డ్‌ను ఈ నేరానికి ప్రేరేపించిన అంశాలలో కొన్ని ఈ దిగువని అయి వుంటాయని కమీషన్ పేర్కొన్నది. పెట్రనం చెలాయించే వారంటే అతనికిగల తీవ్ర నిరసనభావం. ఎవరితోనూ సాయిలాపాయిలాగా మెలగలేని అశక్తత. చరిత్రలో స్థానంపొందాలనే కాంక్ష, హింసాకాండకు దిగగల శక్తి.

మ్యాడ్రిడ్, సెప్టెంబరు 26 : ఇటీవలే ఏర్పాటయిన ధరల పెరుగుదల నిరోధక సంఘం (ప్రతినిధివర్గం నేడు ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకుని ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా జరిపించబోయే నిరసనోద్యమాలకు ఉద్యమానికి ఆయన సహకారాన్ని, సమర్థనను, అర్థించింది. అందుకు శ్రీ శాస్త్రి సమ్మతించినట్లు ఒక ప్రతినిధి చెప్పారు.

చైనా కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వంలో ముసలం

సిద్ధాంత విరుద్ధవైఖరికి ప్రముఖుల మొగ్గు : మావ్ ప్రభృతుల ఆందోళన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 :

రష్యా సిద్ధాంత విరుద్ధవైఖరిని అనుసరిస్తున్నట్లు దుయ్యబట్టుతున్న మావ్ సేటుంగ్ లాంటి చైనా వృద్ధ నాయకులు' స్వయంగా తమ పార్టీ వర్గాలలో ద్యోతకమవుతున్న యీ వైఖరినిగురించి చిరాకు పడుతున్నారు.

సిద్ధాంతవిరుద్ధ వైఖరిని, పెట్టుబడిదారీ తత్వానికి తిరిగిపోయి అమెరికాతో రాజీ ఆమోదించే ధోరణిక్రింద నిర్వహించినపెకింగ్, యీ వైఖరి చైనాపార్టీలోని సీనియర్ సభ్యులనుగూడా తన ప్రభావానికి యిదివరకే లోబరుచుకున్నట్లు యిప్పుడు అంగీకరించింది.

ఈ ధోరణి చైనాపార్టీని చీలదీసిందనీ యీ చీలిక యిటీవల బాగా తీవ్రంగా పరిణమించిందనీ తెలియవచ్చింది. స్వయంగా చైనాలో పార్టీ భవిష్యత్తును గురించి భయాందోళనను వ్యక్తపరుస్తూ పెకింగ్, రష్యన్ నుద్దేశించి ఒకవ్యాఖ్య ప్రసారం చేసింది.

ఈ సిద్ధాంతవిరుద్ధ ధోరణి క్రింది స్థాయిలాకు జనసామాన్యానికి విస్తరించటానికిముందే, యీ ధోరణిని ముట్టుపెట్టటానికి చైనాలో విజ్ఞానులైనవారిని అతి కఠినంగా అణచివేస్తున్నట్లు వార్తలు మూసివస్తున్నాయి.

ఈ విధంగా విజ్ఞానుల విరిచేతకు గురియయిన ఒక ప్రముఖుడు యాంగ్‌సియెన్‌చెన్. ఈయన పార్టీ కేంద్ర సంఘం చభ్యుడు 1961 నవంబర్ మొదలు యీ సంవత్సరం ఏప్రిల్‌వరకు పార్టీఉన్నతపాఠశాలలో యీయన యిచ్చిఉన్న ఉపన్యాసాలు, సిద్ధాంతవిరుద్ధ వైఖరికి అనుకూలమైన అభిప్రాయాలను వ్యక్తపరచినట్లు నిందవేయబడ్డది.

కేంద్ర సంఘంత్రికి తన లాజా సంచికలో యీ సంగతిని బయటపెడుతూ పార్టీ ఉన్నత పాఠశాలలోగూడా కొందరు, శ్రీ యాంగ్ యొక్క సిద్ధాంతవిరుద్ధవైఖరినే అనుసరిస్తున్నట్లు అంగీకరించింది. ఈ సత్రిక, పార్టీ ఉన్నతపాఠశాలలో తత్వశాస్త్రాన్ని బోధిస్తున్న ఆలిమింగ్ మరో యిద్దరిని విరూపించి, శ్రీ యాంగ్ అభిప్రాయాలలో ఏకీభవిస్తున్న వీరు ముగ్గురూ, తమ భావాలను ఒక వ్యాసంలో పటుత్వంగా వెలిబుచ్చారని పేర్కొన్నది. ఈ పాఠశాల ఉన్నత సిద్ధాంతబోధకసంస్థగా పేరుకెక్కింది.

ప్రస్తుత చైనా నాయకత్వానికి సోవియట్ రష్యాకుమధ్య నలుగుతున్న యీ వివాదం అనునిరంతరా సాగిదీయబడుతూ మరి వ్యక్తిగతంగా తయారైనదని యీ విజ్ఞానులైన వారు వాదిస్తున్నట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలియవస్తుంది.

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ భాద్రపద బ॥ అష్టమి 1964 సం॥ సెప్టెంబర్ 29 మంగళవారం మం॥ అష్టమి ప. 1-31; నవమి తె. 5-34; ఆర్ద్రా ప. 9-55; వ్యా॥ రా. 9-19 ల 10-50 కు. బ॥ దశమి సెప్టెంబర్ 30 బుధవారం బు॥ దశమి రా. 3-43; పునర్వసు ప. 8-42; వర్జ్యం సా. 4-20 ల 5-52 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవరి యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకుమీ
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ భాద్రపద బ॥ అష్టమి
మంగళవారం

బ్యాంకు రేటు

రిజర్వుబ్యాంకు తానిచ్చే అప్పులపై వడ్డీరేటును మళ్ళీ మరో ½% పెంచింది. ఈ ½% పెంపకంవల్ల వడ్డీరేట్లు 4½% నుంచి 5% పెరిగింది. దేశంలో చలామణిలోఉన్న ద్రవ్యపరిమాణానికి, వస్తూత్పత్తికి ఎక్కడా పొంతన లేకపోవడంవల్ల, తృతీయ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలోనూ ఈ తేడా విపరీతంగా పెరిగిపోవడంవల్ల, ఆర్థికంగా కొంత నిగ్రహం అవసరమనిపించడంచేతే తాత్కాలిక చర్యలు తీసుకొంటున్నట్లు రిజర్వుబ్యాంకు తన ప్రకటనలో వివరించింది. అంటే ద్రవ్యోల్బణపు ఒత్తిడిని, తన్మూలంగా నానాటికి పెరిగిపోతున్న ధరలను నిరోధించేందుకే ఈ చర్యలు తీసుకోబడిందని అర్థం.

ఇటీవలి సంవత్సరాలలో, అన్ని వస్తువుల ధరలు ఆకాశం అంటిపోయిన సంగతి అందరికీ అనుభవమే. నిరుడు 140 ఉన్న ధరలసూచి ఈనెల మొదటి వారానికి 154 కు హెచ్చిందని అంటే ఒక్కఏడాదిలో 14% పెరిగిందని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారే చెప్పారు. మిగతా వాడకం వస్తువులతో పాటు నిత్యావసరాలైన ఆహార ధాన్యాలధరలుకూడా విపరీతంగా పెరిగిపోవడంవల్ల ప్రజల జీవితం దుర్భరంగా తయారైన సంగతి గుర్తించి, ధరలు తగ్గించడానికి ఈవరకే ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నది. కాని వాటి వల్ల తగిన ఫలితం కనిపించనందున, ధరల తగ్గింపుకు సంప్రదాయసిద్ధంగా అనుసరించే ఈ చర్యను ప్రభుత్వం ఇప్పుడు తీసుకున్నది. అనుకున్న ఫలితం కనిపించి యిందువల్లనైనా ధరలు తగ్గేట్లయితే ఇది ఎంతైనా హర్షించదగ్గ చర్యే.

మామూలుగా రిజర్వుబ్యాంకు వడ్డీరేటు పెంచడం మూలంగా బ్యాంకులనుండి లభించే పరవతి ప్రియమై, ఇది వరకులా అవసరం ఉన్నా లేకపోయినా ప్రతి ఒక్కరూ అప్పులకు ఎగబడటం తగ్గుతుంది; ఆ మేరకు దేశంలో అనవసరంగా చలామణిలో ఉండే ద్రవ్య పరిమితికూడా తగ్గుతుంది. దీనికి తోడు ఈపెచ్చు వడ్డీరేటుకైనా బ్యాంకులకు ఎంత పడితే అంత అప్పు ఇవ్వకుండా రిజర్వు బ్యాంకు ఇప్పటి పద్ధతి మార్చి ఇకముందు బ్యాంకులకు సొంతంగా ఉన్న నిధుల వినియోగాన్ని బట్టి ఆదామాషాలోనే అప్పులిచ్చే ఒకకొత్తపద్ధతి ప్రవేశపెట్టడంతో కొద్దినిధులతో బ్యాంకులు ఇప్పటిలా పెద్ద ఎత్తున వ్యాపారం చేసే ఆస్కారం లేకుండా పోతుంది. అలాగే దీర్ఘకాలికి డిపాజిట్లపై పెచ్చువడ్డీ ఇచ్చి తద్వారా ప్రజలనుండి ఎక్కువ మొత్తాలను డిపాజిట్లుగా ఆకర్షించాలని కూడా రిజర్వుబ్యాంకు అదేశించింది; ఇవన్నీ ఒకవైపు పరపతి బిగించడానికి, మరోవైపు ప్రజలలో పొదుపును ప్రోత్సహించడానికి తోడ్పడే చర్యలనడంలో సందేహం లేదు.

అయితే గత అనుభవం దృష్ట్యా ఈ చర్యలు ఎంతవరకు ఫలిస్తాయి; ఆశించిన లక్ష్యాలు ఏ మాత్రం సిద్ధిస్తాయన్ని దే ప్రశ్న. రిజర్వుబ్యాంకు వడ్డీరేటు ఇప్పటికి మూడుసార్లు అంటే 1951, 1957, 1963 లలో పెంచడం జరిగింది. ఒక్క 1951 లో తప్ప - అప్పటి పరిస్థితులు వేరుగా బట్టి - తతిమ్మా రెండు తడవలు వడ్డీరేటు పెంపకంవల్ల ఆశించిన ఫలితం కనిపించలేదు. ఒకవైపు ద్రవ్య ఫలామణి పరిమితిని, పరపతిని కుదించాలని ప్రయత్నిస్తూనే మరోవైపు పంచవర్ష ప్రణాళికల క్రింద వేనకువేల కోట్లు దేశంలో క్రుమ్మరించడం ఇందుకు ముఖ్య కారణం. ఇప్పుడుకూడా ప్రణాళికా వ్యయం పద్ధతిలో వచ్చిన మార్పేమీ లేందున, ద్రవ్యోల్బణం ఒత్తిడి తగ్గగలదన్న ఆశే కనిపించడంలేదు. ప్రభుత్వ చర్యలు సఫలం కాకపోవడానికి మరో ముఖ్యకారణం లెఖకు రాకుండా వేలకొలదీ కోట్లుదొంగ చాటుగా దేశంలో దాగి ఉండటం. ఈ దొంగడబ్బు మూలంగానే ఆర్థికవ్యవస్థ విపరీతమైన ఒత్తిడులకు గురియౌతున్నదని, ధరలు అదుపు తప్పిపోతున్నవని అందరూ గుర్తించినదే.

కనుక ఆర్థికవ్యవస్థపై ఈ ఒత్తిడి తగ్గాలన్నా, ధరలు అదుపులోకి రావాలన్నా వడ్డీరేటు పెంచడం ఒక్కటే కాదు. ఇంకా చేయవలసినవి చాలాఉన్నవి. ముందు పరిపాలనా ఖర్చులలోనూ, ప్రణాళికా పథకాల అమలులోనూ, అటు కేంద్రము, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు దుబారా పూర్తిగా పరిహరించి పీలైనంత ఎక్కువ పొదుపు చేయాలి. ఈ యేడు 70 కోట్లు పొదుపుచేయదలచామని ఆర్థిక మంత్రిఅన్నారు. కాని 2 వేలకోట్ల బడ్జెట్‌లో 70 కోట్ల అంతఎక్కువ కాదు. రెండవది ప్రణాళికా వ్యయంకోసమని తరుగురాజస్వ విధానం-అంటే కరెన్సీ అచ్చు వేయడం - తగ్గించాలి. ఈ అన్నింటికన్నా ముఖ్యమైనది పారిశ్రామిక వ్యావసాయక రంగాలలో ఉత్పత్తి పెంచడం. ఈ ఉత్పత్తికి తగిన ప్రోత్సాహం ఇవ్వకుండా పరపతి బిగించడమే ప్రధానమైనట్లయితే, కొత్త పరిశ్రమలు ఏర్పడవు పరికరదారులు ఇప్పటి పరిశ్రమలుకూడా దెబ్బతిని ఉత్పత్తి పడిపోవడం తథ్యం. రిజర్వుబ్యాంకు వడ్డీరేటు పెంపకంవూచి కొన్నివర్గాలవారు భయపడుతున్న కారణం ఇదే. కాగా ధరలు తగ్గించే చర్యలు ఎంత ముఖ్యమో, ఈ రెండు రంగాలలో శీఘ్రకాలంలో అధికోత్పత్తిని సాధించేందుకు అన్ని విధాలా తోడ్పడడంకూడ అంత అవసరం.

ఢాకా విద్యార్థుల అల్లర్లపై వార్తలు

ఢాకా, సెప్టెంబరు 26 : తూర్పు పాకిస్తాన్‌లోని విద్యార్థుల అల్లర్లకు సంబంధించిన ఎటువంటి వార్తలు, అభిప్రాయాలు ప్రకటనలు, కార్టూన్‌చిత్రాలను నేరోజులవరకు ప్రచురించరాదని నేడు తూర్పు పాకిస్తాన్ గవర్నరు తూర్పు పాకిస్తాన్‌లోని అన్ని వార్తా పత్రికలు వారపత్రికలు, వారానికిరెండుమార్లు వెలువడే పత్రికలన్నిటి ఆంక్ష విధించారు.

రాష్ట్రములోని దేవాలయ స్థలపురాణముల సేకరణ

1966 జనవరి ఆఖరుకు ప్రచురణ: మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 28 : ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయములన్నిటికి సంబంధించిన స్థలపురాణాలను సేకరించి 1966 జనవరి ఆఖరుకు ప్రచురించే నిమిత్తము రాష్ట్రప్రభుత్వము ఒకసంఘాన్ని ఏర్పాటు చేయదలచిందని మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నిన్న ఇక్కడ చెప్పారు.

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన యింకా ఇలా అన్నారు: "దేవాదాయ ధర్మాదాయశాఖ సుమారు 60 మంది పండితులతో ఒక సంఘాన్ని ఏర్పాటుచేస్తుంది. జిల్లా అధికారిగాను, రాష్ట్రన్యాయితంగాను ముఖ్యమైన దేవాలయాలున్న స్థలాలను, వాటికిగల మార్గాలను తెలియచేసే మ్యాపులు కూడా విడుదలచేయబడుతవి. రాష్ట్రములో ముఖ్యమైన దేవాలయములున్నచోట్లకు, అభివృద్ధి ప్రాజెక్టులు అమలు జరుగుతున్నచోట్లకు యాత్రికులు బస్సులను, విలాసయాత్రా బస్సులను నడిపే విషయమై రాష్ట్రప్రభుత్వము ఆలోచిస్తున్నది. మొదట ఒక బస్సును విజయవాడనుండి నడిపి చూడాలని యోచన."

అహోబిళ దేవాలయ పునరుద్ధరణ

కర్నూలుజిల్లా నంద్యాలకు 40 మైళ్లలోని అహోబిళంలోని దేవాలయాన్ని పునరుద్ధరణకు కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి అధ్యక్షతన 30 మంది సభ్యులతో ఒకసంఘం ఏర్పాటుచేయబడనది. ఈ పునరుద్ధరణకు సంఘంలో బీహారు గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తదితరులు సభ్యులు. దేవాలయ పునరుద్ధరణకుగాను ఈ సంఘంవారు రు 15 లక్షలు సేకరిస్తారు. విరాళంగా రు 2 లక్షలు యిస్తామని హామీలు యివ్వబడినాయి. ఈ రు 2 లక్షల మొత్తం 30వ తేదీనాటికి వసూలు చేయబడుతుంది. రు 2½ లక్షల ఖర్చుకాగల ఒక సత్రమును అహోబిళములో నిర్మించవలసిందిగా తిరుపతి దేవస్థానంవారికి పునరుద్ధరణసంఘంవారు విజ్ఞప్తిచేశారని మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చెప్పారు.

అహోబిళ దేవాలయ ప్రాముఖ్యతను పేర్కొంటూ, విష్ణువు నరసింహావతారములో హిరణ్యకశిపుని అహోబిళములో సంహరించారని మంత్రి శ్రీ ఆలపాటి వివరించారు. అహోబిళస్వామి ఆలయపునరుద్ధరణకార్యక్రమంలో సహకరించవలసిందిగా పత్రికలవారికి మంత్రి విజ్ఞప్తిచేశారు.

కార్మిక గృహనిర్మాణం: త్వరలో శాసనం అమలు

శ్రీ సంజీవయ్య వెల్లడి

లూధియానా, సెప్టెంబరు 26 : కార్మికవర్గంలో కొంతశాతానికి ఇళ్లు నిర్మించి పెట్టడానికి కేంద్రప్రభుత్వం త్వరలో ఒక శాసనాన్ని అమలులోకి తేనున్నదని కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడిక్కడ వెల్లడిచేశారు.

మోతీలాల్‌నెహ్రూ డిస్పెన్సరీకి శంఖుస్థాపనచేస్తూ ఆయన దీనిప్రకారం 300 మందికిపైగా కార్మికులను నియమించుకున్న ప్రతిఫ్యాక్టరీ కార్మికులకు తప్పనిసరిగా ఇళ్లు నిర్మించి పెట్టవలసి ఉంటుందని చెప్పారు. ఉత్పత్తిని పెంచటంలో కార్మికుడు తన పాత్రను తాను సక్రమంగా శ్రద్ధతో నిర్వహించాలంటే ఇటువంటి సౌకర్యాలను కల్పించి జీతదిని సంతృప్తి పరచవలసి యున్నదని ఆయన తెల్పారు.

వస్త్రాలు, గోధుమలు, బియ్యం, నూనె వంటి అవసరవస్తువులను ప్రభుత్వం నిర్మాణించిన టోకుధరలకు కార్మికులకు సరఫరా చేయాలనికూడా నిర్ణయింపబడిందని ఆయన తెలియచేశారు. సమ్మెలు మున్నగువాటి విషయంలో కార్మికులను తప్పదారి పట్టిస్తున్న కొన్ని కార్మికసంఘాల నాయకుల కార్యకలాపాలపట్ల ఆయన విచారాన్ని వెలిబుచ్చారు.

మంత్రి తర్వాత కొన్ని యంత్రపరికరాల ఫ్యాక్టరీలు, బట్టలమిల్లులు, కుట్టుయంత్రాల ఫ్యాక్టరీలు మున్నగువాటిని సందర్శించారు.

కలకత్తా కార్పొరేషన్ సిబ్బంది సమ్మె విరమణ

కలకత్తా, సెప్టెంబరు 26 : గత ఐదు రోజులుగా కొనసాగిస్తున్న సమ్మెను విరమించి, వెంటనే పని ప్రారంభించవలసిందిగా నగర పాలక సంఘ సిబ్బంది, కార్మికుల సమిష్టి సంఘం, నేడు కార్మికులకు విజ్ఞప్తి చేసింది.

బక్షీ అరెస్టు ఉదంతం కాంగ్రెస్ కార్యదర్శికి, ఇందిర గాంధీకి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27: కాశ్మీర్ మాజీ ప్రధాని గులాంమహ్మద్ బక్షీని ఆయన సహచరులు మరో ఆరుగురిని అరెస్టు చేయడం "రాజకీయమైన హింసే" నని జమ్మూ కాశ్మీర్ శాసనసభలో బక్షీని బలపరచే 14 మంది శాసనసభ్యులు నిన్న కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్‌ను కలుసుకుని చెప్పారు.

అంతక్రితం ఈ 14 మంది శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకుని కాశ్మీర్ విచ్ఛిన్నక్కడి రాజకీయ పరిస్థితిని స్వయంగా పరిశీలించవలసిందిగాకోరారు.

ఈ 14 మంది వెంటవచ్చిన పార్లమెంటు సభ్యుడు అబ్దుల్‌గనీ, శఖుణు బక్షీని ఆయన సహచరులను విడుదలచేసి, శాసనసభను సమావేశపరచాలని కోరారు.

ఈ సమయంలో కాశ్మీర్ మంత్రివర్గాన్ని విస్తృతం చేయరాదనికూడా వారు అన్నారు.

బందిపోట్లతో పోలీసుల సంఘర్షణ

ఒక అధికారి మృతి

భోపాల్, సెప్టెంబర్ 27 : మొన్న గుణా జిల్లాలోని చాంబల్ ప్రాంతంలో బందిపోట్ల ముఠాతో జరిగిన సంఘర్షణలో మధ్యప్రదేశ్ పోలీస్ అధికారి ఒకరు-ప్రత్యేక సాయుధబలం తాలూకు 16 వ బేటాలియన్‌కు చెందిన కంపెనీ కమాండర్ రణబీర్‌సింగ్ మరణించినట్టు నిన్న ఇక్కడకు అందిన పోలీసువార్త తెల్పుతున్నది.

అంతకుముందు కమాండర్ రణబీర్ సింగ్ నాయకత్వంలో పోలీసుబృందం ముగ్గురు బందిపోట్లను హతమార్చింది. వారిరువురు ఉత్తరప్రదేశ్ వాస్తవ్యులైన నిర్భయ సింగ్, కాశీరాం అని పోల్చుకున్నారు.

మరణించిన ముగ్గురు బందిపోట్లు పేరు కెక్కిన భతిజా ముఠాకు చెందినవారు.

ఈ సంఘర్షణలో బందిపోట్ల వద్దనుండి రెండు తుపాకులు, ఒక పిస్తోలు, కొన్ని టూటాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తున్నది.

ప్రధాని శాస్త్రి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 : అక్టోబర్ మూడవ వారంలో ప్రధాని శ్రీ శాస్త్రి మద్రాసుకు వెళ్లవచ్చునని, అక్కడ రెండు రోజులు వుండవచ్చునని తెలుస్తున్నది. అయితే ఆయన ఏ తేదీన బయలుదేరేది ఇంకానిర్ణయం కాలేదు. కెయిరోనుంచి ఆయన తిరిగివచ్చిన అనంతరం నిర్ణయం అవుతుం దంటున్నారు.

ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం పెంపు

కాశ్మీరుప్రభుత్వం మంజూరు

శ్రీనగర్, సెప్టెంబరు 27 : వెలజీతం రు 208 మించని అన్నివర్గాల ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం పెంచటానికి కాశ్మీరు ప్రభుత్వం అనుమతినిచ్చింది.

అదనపు కరువుభత్యం 1964 ఏప్రిల్ 1వ తేదీనుండి యివ్వబడుతుంది.

ఈ విధంగా స్థానికసంస్థలు, నిర్వాసితుల శాఖల్లోని ఉద్యోగులలో అవసరమైన వర్గాలకు కరువుభత్యాన్ని పెంచాలని ప్రభుత్వం అయాపాలనాశాఖలకు ఆదేశాలనిచ్చింది.

గ్రామ చౌకీదార్లకు నెలకు రు 5 చొప్పున అదనపు కరువుభత్యం ముడుతుందని, నెలకు రు 100 దాకా జీతం తెచ్చుకుంటున్న ఇతర ఉద్యోగులకు రు 10 చొప్పున ముడుతుందని అధికారికంగా ప్రకటింపబడింది.

చిన్నరకం, మధ్యరకం వార్తాపత్రికల భూమిక

ఇందిరాగాంధీ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 26 : ప్రభుత్వం, ప్రజలు పరస్పరం ఒకరి నొకరు బాగా అర్థం చేసుకునేట్లు చేయటంలో చిన్న వార్తా పత్రికలు, మధ్యరకం వార్తాపత్రికలు ప్రత్యేక పాత్రను నిర్వహించాలి. ఉన్నదిని కేంద్ర సమాచార, ప్రచారశాఖలమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ వేడిక్కడ వక్కాణించారు.

అఖిలభారత చిన్నరకం, మధ్యరకం వార్తాపత్రికల సంపాదకుల సంఘం యొక్క సమావేశంలో మాట్లాడుతూ ఆమె ఈ వార్తా పత్రికలలో చాలావరకు రాజధాని నుండి గాక ఇతర ప్రాంతాలనుండి వెలువడుతూ ఉంటాయని, అందువల్ల అవి అక్కడి జనసమూహాల అభిప్రాయాలను, వారి సమస్యలను నివేదించగలవని అన్నారు. ఈ వార్తా పత్రికలు ప్రజలకు వివిధ విషయాలపై ప్రభుత్వ విధానమేమిటో వివరించాలి అామె సూచించారు.

చిన్నరకం, మధ్యరకం వార్తా పత్రికలను ప్రోత్సహించటానికి వాటికి ఎక్కువప్రకటనలు యివ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆమె తెల్పారు. ఈ వార్తాపత్రికల సమస్యలను పరిశీలిస్తున్న దివాకర్ సంఘాన్నిగూర్చి ప్రస్తావించి ఆమె ఈ సంఘంచేసే సిఫార్సులను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందని హామీయిచ్చారు.

ప్రభుత్వం తీసుకురాదలచిన పత్రికా సంఘం బిల్లు వార్తాపత్రికలు కొన్ని ప్రమాణాలను అంటిపెట్టుకొని ఉండేట్లు చూడగలదని ఆమె అన్నారు.

సమావేశాన్ని శ్రీ మొరార్జీదేశాయ్ ప్రారంభించారు. ఈ వార్తాపత్రికల సంపాదకులు అఖిలభారత వార్తా పత్రికా సంపాదకుల సభతో సంబంధం లేకుండా ఉండరాదని, వారందులో చేరాలని శ్రీ దేశాయ్ సూచించారు. శ్రీ జగజ్జీవన్‌రాం అధ్యక్షత వహించారు.

వేదవిద్యా సంస్థకు ధర్మాదాయచట్టం వర్తింపు

హైదరాబాదు, సెప్టెంబరు 27 : హిందూ మతాదాయ-ధర్మాదాయ చట్టాన్ని విజయవాడలోగల వేదవిద్యా సంస్థకు వర్తింపజేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ధర్మకర్తలు జమాఖర్చు లెఖ్ఖలు చూపడంలేదని, అన్నులపై అయివేజు బకాయి పడుతోందని, ధర్మాదాయ లక్ష్యానికే విఘ్నం కలిగిందని ఈ సంస్థపై ఫిర్యాదులు వచ్చినవి.

గృహ నిర్మాణాలకు పి. ఎఫ్. ఋణాలు

నిబంధనలు కఠినంచేయాలని ఆలోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27 : ప్రావిడెంటు ఫండు నుంచి గృహనిర్మాణపు టవసరాల కోసంగా తీసుకుంటున్న అప్పులు దుర్వినియోగం కాకుండా చూచేందుకుగాను, ఈ అప్పుల మంజూరుకు సంబంధించిన నిబంధనలను కఠినం చెయ్యడానికి కేంద్రప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలియవస్తున్నది.

1960 నుంచి ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు పథకం తాలూకు అంశాలు, నిబంధనలు తేలతేలకు వడలింపబడుతూ వచ్చాయి. ఇప్పుడువున్న ఏర్పాట్లప్రకారం పి. ఎఫ్. లో సభ్యుడైనవానికి 12 నెలల జీతము కరువు భత్యము అప్పుగా లభింప చేయబడుతున్నది. అయితే ఇట్లా అప్పును పొందాలంటే, ఆ సభ్యుడు పి. ఎఫ్‌కు విడేళ్ల నిరాఖాలు చెల్లించినవాడై వుండాలి. అంతేగాక ఇట్లాకట్టిన పి. ఎఫ్. మొత్తం రు. 500 లకు తగ్గి వుండకూడదు.

పి. ఎఫ్. నుంచి ఇళ్లు కొనుక్కోడానికి, లేక స్థలాలు కొనుక్కోడానికి, ఇళ్లు కట్టుకోడానికి గాను మంజూరు చేయబడుతున్న అప్పులు దుర్వినియోగం చేయబడుతున్నట్లు పి. ఎఫ్. ప్రాంతీయ కమిషనర్లు కేంద్ర కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఆ ప్రాంతీయ కమిషనర్లు చెబుతున్నదాన్నిబట్టి, పి. ఎఫ్.సభ్యులకు సమకూర్చిన ఈ సౌకర్యం మూలంగా కొత్తరకం "ఏరాన్న భుక్కులు" తయారైనదని, అప్పు దరఖాస్తులుపెడితే వాటిన్నీ పనిజరిగేదాకా పడవలసిన తాపత్రయాలన్నింటినితాముపడతామనిచెప్పి, అట్లా దరఖాస్తులపెట్టేందుకు 'ఈరకం మనుష్యులు పనిగారివి ప్రోద్బలంపడుతున్నారని, అంతేగాక సౌకర్యాలన్ని దుర్వినియోగం చేసి ఎన్నికల నిధులు గూడా ప్రోగు చేయబడుతున్నట్లు తెలుస్తున్నదని తెలియవస్తున్నది.

ప్రయాణీకుల అదృష్టం

ఇస్తాంబుల్, సెప్టెంబరు 28 : లండన్ నుంచి కరాచీకి వస్తున్న ఒక విమానం గియర్ యంత్రాలు చెడిపోయి బలవంతంగా క్రిందికి దిగి, ఆ వెంటనే నిప్పు ముట్టుకున్నది.

అయితే ఇందువల్ల అందులోని 86 మంది ప్రయాణీకులకు, విమాన సిబ్బందికి ఎటువంటి ప్రమాదము జరగలేదు అందరు ఆ ప్రమాదంనుంచి తప్పించుకున్నారు.

ఇది డి సి-7 సి రకం విమానం.

భూము లివ్వనందుకు కందిశీకుల నిరసన

500 మంది శిబిరాలు వదలివచ్చిన వైనం

విజయనగరం, సెప్టెంబరు 25 : ఒరిస్సా ప్రభుత్వమువారు తమకు వ్యవసాయం చేసుకోవడానికి భూములను కేటాయించనందుకు, కనీసం వ్యవసాయపు పనులన్నా చూపనందుకు నిరసనగా 500 మందికిపైగా తూర్పు పాకిస్తాన్ కాందిశీకులు ఒరిస్సాలోని అంబుగూడ, సోనేబాంధ శిబిరాలను వదలి వచ్చారు.

వీరు గత నాలుగు రోజులుగా ఇక్కడికి జట్లు జట్లుగావచ్చి నిన్న రైళ్లలో కలకత్తా వైపుగా వెళ్లారు.

ఇంతకుముందు తమకు అలవాటులేని మట్టి పనిని తమకు ఒరిస్సా అధికారులు చూపించనందీ, వ్యవసాయం చేసుకోవడానికి భూములను కేటాయించడమో లేకపోతే వ్యవసాయపు కూలి పనులను చూపవలసిందని కోరగా అందుకు ఒరిస్సా అధికారులు నిరాకరించారని కాందిశీకులు చెప్పారు. (స్వ. వి.)

వాల్తేరులో లంచగొండి రైల్వేఉద్యోగి పట్టివేత

కంట్రాక్టరు వద్ద రు. 200 లు లంచం పుచ్చుకొన్న పర్యవసానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 28: నెలకు రు. 1,400 జీతం తీసుకునే ఒకరైల్వే ఉద్యోగి ఒక కంట్రాక్టరువద్ద రు 200 లంచం పుచ్చుకోగా ప్రత్యేక పోలీసు సంస్థవారు పట్టుకొన్నట్లు వాల్తేరు నుంచి ఒకవర్తమానం వచ్చింది. ఈ ఉదంతం ఆనగరంలో పెద్ద ఆలజడి కలిగించింది.

ఆ ఉద్యోగిపేరు రాజేశ్వరనాథ్, డి. బి. కె, రైల్వే ప్రాజెక్టుకు చెందిన జిల్లా స్టోర్సు కంట్రోలరుగా వుంటున్నారు. ఆయన అవినీతి దోరణిగురించి ప్రత్యేక పోలీసుసంస్థకు సమాచారం అందింది. ఒక రహస్య కంట్రాక్టరును లంచం ఇవ్వవలసిందని ఆయన బాధిస్తున్నట్లుకూడా తెలిసింది.

హైదరాబాదులోని కేంద్ర దర్యాప్తుసంస్థ కార్యాలయంవారు విచిత ఫిర్యాదులను పరిశీలించారు. తుదకు పోలీసు సూపరింటెండెంటు సత్యనారాయణ చౌదరి పథకంచేసి పట్టాలని నిర్ణయించారు.

గత బుధవారంనాడు రెండువందల రూపాయనోట్లపై గుర్తులుపెట్టి, వాటిని ఆ కంట్రాక్టరుకిచ్చి, ఆ ఉద్యోగికి లంచంగా అందేటట్లు చేశారు. కంట్రాక్టరు ఆఉద్యోగి ఇంటివద్ద ఆయనకు ఆ నోట్లను ముట్టజెప్పి వచ్చినతర్వాత సూపరింటెండెంటు రత్నారావు, స్వామి అనే ఇన్‌స్పెక్టర్లతో వెళ్ళి ఆ ఉద్యోగి ఇంటిపై దాడిచేశారు. విశాఖపట్నంలోని కస్టమ్స్‌నిరోధక అసిస్టెంటు కలెక్టరు పి. భౌమిక్‌కు, పోస్టాఫీసుల సీనియర్ సూపరింటెండెంటు ఎం. ఎస్. రామన్ పిసాటులుగా వెంటతీసుకు వెళ్ళారు. కంట్రాక్టరువద్ద లంచంగా పుచ్చుకొన్న రెండువందల రూపాయలేవని అడుగగా, ఆ ఉద్యోగి వాటిని వారికి సాక్షులముందు ఇచ్చివేశారు.

తర్వాత ఆ యిల్లు సోదాచేయగా వేర్వేరు కవర్లలో దాదాపు మూడువేల రూపాయల వరకూ నోట్లు కనిపించాయి. ఒక ట్రాన్సిస్టరూ, కొన్నిపత్రాలూ, ఒక విపీ, పీపీ కూడా కనిపించాయి. వాటిని పోలీసు సిబ్బంది స్వాధీనం చేసుకొన్నారు.

కృష్ణా జిల్లాలో ఎరువుల పరిస్థితి

పరిషత్ ఉపాధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 26 : కృష్ణా జిల్లాకు ఈ సంవత్సరం ఎరువుల కేటాయింపు చాలా తక్కువగా ఉన్నందువలన ఎరువులు సరఫరా సరిగాలేక రైతాంగము చాలా ఆందోళన పడుతున్నారనీ, అదనముగా ఎరువుల సప్లయికి వెంటనే ప్రభుత్వము చర్యలు తీసుకోవలసిందిగా కృష్ణాజిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కృష్ణా జిల్లాలో ఎరువుల పరిస్థితిని గూర్చి వివరిస్తూ శ్రీ కృష్ణారావు ఇంకా ఇలా అన్నారు: "కృష్ణాజిల్లా మార్కెటింగ్ సొసైటీకి 1963 లో 17 వేల టన్నుల అమోనియా, ఉరియా వగైరా ఎరువులు కేటాయింపుకాగా ఈ సంవత్సరము 9 వేల టన్నులుమాత్రం కేటాయించడం జరిగినట్లు తెలుస్తున్నది. వీటిలో 2 వేల టన్నుల సింధ్రీ అమోనియాను కలెక్టరు సమితులు ద్వారా సంపకానికి ఇచ్చారు. ఎకరానికి మూడు పౌనులు గూడా రాలేదు. సకాలంలో సక్రమంగా ఎరువులు దొరకక రైతులు చాలా ఆందోళన పడుతున్నారు. వరి పైరుకు ఎరువులువేసే సమయం మించిపోతున్నది. పెట్ట ప్రాంతాలలో 40 వేల ఎకరాలు పొగాకు వేస్తున్నారు. వీటికి అమోనియా దొరకక పొగాకు రైతులు బాధపడుతున్నారు. ఇంకా కనీసము 10 వేల టన్నుల అమోనియా సప్లయి అయితేగాని పొగాకు, వరిపైర్లకు కొరత తీరదు. అందువలన ప్రభుత్వ అధీనములో నిల్వ చేసిన ప్రాంతాలనుండి కృష్ణాజిల్లాకు ఎరువులు సప్లయి చేయించి పంటలు నష్టపర్చిగా పండుటకు రైతాంగానికి సహాయపడవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము."

జాజ్ ఉత్సవంలో ఆరు హత్యలు

జోహాన్నెస్‌బర్గ్, సెప్టెంబరు 28:- ఇక్కడికి 15 మైళ్ల దూరంలో వున్న "సోవెటో" అనే ఆఫ్రికన్‌ల అధివేశాలలో ఆర్గురు పురుషులు హత్యచేయబడినారు. నల్గురు స్త్రీలపై అఘాయిత్యం నెరపబడింది. ఈ సంఘటనలు నిన్న ఇన్నటి స్టేడియంలో జరిగిన జాజ్ ఉత్సవాల సందర్భంలో జరిగాయి.

ఇందులో దెబ్బతినిన వారంతా ఆఫ్రికన్‌లే.

ఈ ఉత్సవాలకు దాదాపు 35 వేల మంది జనం హాజరైనారు. జోహాన్నెస్‌బర్గ్ 78 వ వార్షిక ఉత్సవాల సందర్భంలో శ్వేతజాతులు జాజ్ ఉత్సవాలు జరుపుకుంటున్నారు. ఈ ఉత్సవాలకు వచ్చిన కొంతమంది ఆఫ్రికన్ మహిళలు ఆనాచ్చాదిత వక్షస్థలాలై వున్నారు.

కొంతమంది తాగుబోతులు అల్లరికి దిగడంతో ఈ గోల ఆరంభమైంది. కొందరు సీసాలు వగలగొట్టారు. రంపాలకు వలె చెక్కబడిన గాజుముక్కలతో మనుష్యుల్ని పొడిచారు.

గుంతకల్లు కాల్పులు

ఐ. జి. వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 28 : గుంతకల్లులో పోలీసులు కాల్పులు జరిపి వుండక పోయినట్లయితే పరిస్థితి అదుపులోకి వచ్చి వుండేదికాదని పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ ప్రభుత్వానికి ఒక నివేదికను పంపించారు.

శ్రీ నంబియార్ నేటిఉదయం గుంతకల్లు నుండి యిక్కడికి తిరిగివచ్చారు. 26 వ తేదీ సాయంత్రము గుంతకల్లులో జనసమూహము జరిపిన దౌర్జన్యము ముందుగా అనుకొని జరిపినదనీ, విపర్యాయారు ఈ దౌర్జన్యాన్ని జరిపించలేదనీ బోయలు, వడ్డెరులు, నీరుపీకారీలు ఈ దౌర్జన్యానికి దిగి లూటీలు చేయచూచారనీ, వారిలో చాలామంది త్రాగివుండినారనీ శ్రీ నంబియార్ నేడక్కడ చెప్పారు.

శనివారంనాడు పోలీసులు జరిపిన కాల్పులలో గాయపడిన 4 గురిలో ఒకరి పరిస్థితి క్లిష్టంగా వుండినందున ఆతనిని అనంతపురంలోని మెడికల్ క్వార్టర్స్ హాస్పిటల్‌కు తీసుకవెళ్లనీ, తక్కినవుగ్గురికి ప్రమాదస్థితి తప్పినదనీ, ఇప్పుడు గుంతకల్లులో మామూలుపరిస్థితి నెలకొన్నదనీ, పోలీసులు అవసరానికి తగినపథంగా గస్తీతిరుగుతున్నారనీ. శాంతిభద్రతలను కాపాడేందుకు యితర ఏర్పాట్లుకూడా చేయబడినవని శ

చతుర్థప్రణాళిక పరిమితి సమస్య

మంత్రివర్గమే తేల్చాలని ప్రణాళికాసంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:

చతుర్థ ప్రణాళికకు కేటాయింపే మొత్తం ఎంత ఉండాలో మంత్రివర్గం నిర్ణయానికి వదిలిపెట్టడానికి ప్రణాళికా సంఘం నేడు నిశ్చయించినట్లు తెలుస్తున్నది. చతుర్థప్రణాళిక పరిమాణాలను గూర్చి పరిశీలించటానికి మంత్రివర్గం రేపిచ్చట సమావేశమవుతున్నది.

ప్రణాళికాసంఘం వేడిక్కడ నాలుగు గంటలకుపైగా సమావేశమైంది. మంత్రివర్గానికి సంపేవే పత్రాన్ని వికరంచేయటానికి ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా అధ్యక్షతన సమావేశమైంది.

ఈ పత్రంలో వివిధ రంగాలలో మూడు పరిధుల కేటాయింపులవల్ల ఎటువంటి పరిణామాలు ఏర్పడతాయో సూచించినట్టు తెలుస్తున్నది. ఆ కేటాయింపులు మొత్తం రు 21,000 కోట్లు, రు 22,500 కోట్లు, రు 24,000 కోట్లు, ఈ సంఖ్యల్లో ప్రస్తుత కేటాయింపులు కూడా చేర్చబడి ఉన్నాయి.

ప్రణాళికకు కేటాయించే మొత్తాన్ని గూర్చి తిట్టివరకు ఎట్టి నిర్ణయం తీసుకున్నప్పటికీ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి మాత్రం అత్యధికప్రాధాన్యత యివ్వటానికి సంకల్పించారు. వ్యవసాయరంగంలో ప్రయోగాలు పెట్టబడిని ఎక్కువగా ఆకర్షించేందుకుకూడా ప్రయత్నాలు జరుగుతాయని తెలుస్తున్నది.

ప్రణాళికకు రు 24,000 పెట్టుబడి పెడితే ఆర్థిక వ్యవస్థలో నూటికి 6.7 వంతుల అభివృద్ధిని సాధించవచ్చును. అంతకన్నా తక్కువ పెట్టుబడికి నిర్ణయం తీసుకుంటే, ఏ విధంగానైనా వ్యవసాయరంగంలో కనీవం నూటికి 5వంతుల అభివృద్ధిని సాధించే విధంగా పథకాలు వేయబడతాయని తెలుస్తున్నది.

ప్రస్తుతం శాస్త్రీయ ప్రకారం రు 20,000 కోట్లకు అదాయమార్గాలు ఉన్నాయి. ప్రణాళిక పరిమాణాన్ని నిర్ణయించటంలో ఈ ఆర్థిక వనరులు లభ్యంకావాల్సిన ప్రధానంగా పెట్టుకుని చూస్తే ప్రణాళికకు రు 21,000 కోట్ల పెట్టుబడిని నిర్ణయించవచ్చును.

రష్యాలో రాష్ట్రపతి ప్రసంగాలు

పూర్తిపాఠంకోసం అమెరికాకోరినట్లు వార్తలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27: రష్యా రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, యిటీవలి సోవియట్ యూనియన్‌పర్యటనలో యిచ్చిన ప్రసంగాల పూర్తిపాఠాన్ని అందజేయవలసినదిగా అమెరికాప్రభుత్వం భారతప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

అమెరికన్ పత్రికలు ప్రచురించిన వాటిలో డా. రాధాకృష్ణన్‌చేశారని చెప్పబడుతున్న కొన్ని విమర్శలు విదేశాంగశాఖకు కష్టం కలిగించి ఉంటాయని భావిస్తున్నారు. అమెరికాను విమర్శించినట్లు సూచించే ధోరణిలో అమెరికన్ పత్రికలు రాష్ట్రపతి ప్రసంగాలను ప్రకటించాయి.

రాష్ట్రపతి చేసిన్న క్రింది విమర్శ యీ సందర్భంలో ముఖ్యంగా పేర్కొనబడుతున్నట్లు తెలుస్తున్నది. కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించిన యితరదేశాలమాదిరి, దేశంలో సామ్యవాదస్థాపన, బయట సామ్రాజ్యవాద ప్రతిఘటన మన లక్ష్యంగాఉంటాయి. దేశంలో పెట్టుబడిదారీ వ్యతిరేకవిధానము-యివి రెండూ మన సిద్ధాంతాలుగా ఉంటాయి.

సామ్రాజ్యవాదాన్ని యుద్ధాన్ని గురించి సోవియట్ అధ్యక్షుడు శ్రీ మికోయాన్ చేశారన్న విమర్శల సందర్భాన్ని అభిప్రాయం, అమెరికాలోని కొన్నివర్గాల్లో కలిగినట్లు తెలియచున్నది.

భారత, సోవియట్ యూనియన్ల అధ్యక్షులు కలిసిన ప్రసంగాల పూర్తి పాఠాలనుగూడా పంపవలసినదిగా అమెరికా విదేశాంగశాఖ, మాస్కోలోని తన ప్రతినిధిని కోరినట్లు తెలుస్తున్నది.

బీహారులో ఎస్. ఎస్. పి. ప్రదర్శకులపై కాల్పులు

కటిహార్ (బీహార్), సెప్టెంబరు 26: నిన్న సాయంత్రం కృష్ణగంజలో సంయుక్త సోషలిస్టుపార్టీ నడిపిస్తున్న 'పీరాడో' ఉద్యమం తాలూకు ప్రదర్శకులు సుమారు వెయ్యిమంది గుంపై పోలీసులు కాల్పులుజరిపిన ఫలితంగా గాయపడిన నలుగురిలో ఇద్దరు తర్వాత ఆస్పత్రిలో మరణించారని ఇక్కడకు అందిన అధికారవార్త తెలుపుతున్నది.

ఈ సందర్భంలో ఇంతవరకు 25 మందిని అరెస్టుచేశారు.

బక్షి విడుదలకోసం డా॥ హుస్సేన్‌కు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27: కాశ్మీర్ శాసనసభ తాలూకు 17 మంది సభ్యులు నేడు ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంలో వారు ఆయన్ను బక్షీ ప్రభృతుల విడుదలకోసం ప్రయత్నించవలసిందిగా విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

మార్కాపురం కాల్పులపై దర్యాప్తు

ఉద్యోగుల ఆగమనం: 144 వ సెక్షన్ అమలు

మార్కాపురం, సెప్టెంబర్ 27: ఇక్కడ పోలీసుకాల్పులు జరిగిన సందర్భంలో యీ 25 న అరెస్టయిన శాసనసభ్యులు కమ్యూనిస్టునాయకుడు శ్రీ పూలా సుబ్బయ్య నిన్న ఉదయం జామీనుమీద విడుదల అయినారు. మార్కాపూర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఆర్. హృదయరంజన్, కర్నూలు పోలీసు సూపరింటెండెంటు శ్రీ బి. శ్రీనివాసన్, యీ సంఘటనపై దర్యాప్తు, జరపటానికి నియోగించబడిన సంయుక్త రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఏ. వెంకటరత్నం, నేరం జరిగిన స్థలాన్ని మొన్న సాయంత్రం తనిఖీ చేశారు. దర్యాప్తు నిన్న సాయంత్రం ప్రారంభం కావలసి ఉంది.

మృతగ్రాతులు చన్నంపల్లి గురవయ్య, నాగాని మూర్తయ్య, కలం కృష్ణయ్య-వీరి వయస్సు సుమారు 35 సంవత్సరాలు-మండ్లా చెన్నకేశవులు-18 ఏళ్లు-ఏ. నత్యనారాయణ రెడ్డి-13 ఏళ్లు షేక్ మహబూబ్-20 ఏళ్లు-లను ప్రభుత్వ చికిత్సా శాలలో చేర్చారు. శ్రీ చెన్నంపల్లి గురవయ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజస్ట్రేటు శ్రీ వీరభద్రరావు, అతనివద్ద నుంచి మరణ వాఙ్మూలం సమోదు చేశారు. గాయపడ్డ పోలీసు, రెవెన్యూ ఉద్యోగులు చికిత్స పొందుతున్నట్లు తెలుస్తున్నది. శాసనసభ్యులు శ్రీయుతులు కందుల ఓబుల్ రెడ్డి, చెల్ల మాలగిరి ప్రసాద్, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, వావిలాల గోపాలకృష్ణయ్య నిన్న యిక్కడికి చేరుకొని పరిస్థితిని గురించి దర్యాప్తు చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఏ. ఖాదర్ గూడా నిన్నటే వచ్చారు.

ప్రత్యేక సాయుధపోలీసులు, రిజర్వు పోలీసులు 60 మంది దాకా పట్టణంలో గస్తీ తిరుగుతున్నారు. అక్టోబర్ మొదటితేదీ వరకు 144 వ సెక్షన్ క్రింద నిషేధపు ఉత్తరువులు అమలు జరుపబడ్డాయి. (స్వ. వి.)

గుంతకల్లు కాల్పుల వివరాలు

హైదరాబాదు, సెప్టెంబర్ 27:

ప్రభుత్వానికి నేడు అందిన వర్తమానము ద్వారా గుంతకల్లులో పోలీసు కాల్పులకు దారితీసిన పరిస్థితులు ఇలా వున్నట్లు తెలుస్తోంది.

"నిన్న సాయంత్రము దాదాపు 500 మంది గుంతకల్లు శివార్లలో వుండే కూలీలు, గుడిసెల్లో వుండేజనము పెద్ద బజారుకు వచ్చి చౌకగా ధాన్యము ఇప్పించవలసిందిగా కోరారు.

27 వ తేదీ ఉదయంనుంచి సరసమైన ధరకు 50 బస్తాల జొన్నలు పంపిణీ చేయనున్నట్లు వర్తకులు హామీ ఇచ్చివున్నారు. గుంపులు హామీతో తృప్తిపడి ప్రశాంతముగా వెళ్లిపోయారు.

కాని నిన్నరాత్రి 7-30 గంటలకు మరొక జజారులో ప్రత్యక్షమై భాసాపురం రోడ్డులోని పూల తోటయ్య దుకాణము మీద పడ్డారు. ఈ సమాచారం అందగానే సర్కిల్ ఇన్‌స్పెక్టరు తక్షణము అక్కడికి వెళ్ళి గుంపులను చెదిరిపోవలసిందిగా హెచ్చరించారు. గుంపులు ఆయన హెచ్చరికను పాటించనందున లాఠీఛార్జి జరిగింది. అయినా ప్రయోజనములేనందున సర్కిల్ ఇన్‌స్పెక్టరు 6 వరసలు ఖాళీతూటాలను కాల్చారు. వాళ్లు వర్షాంగుదూరములోవున్న మరొక వస్త్రాల దుకాణమునకువెళ్ళి లూటీచేయడము ప్రారంభించారు. పెద్దబజారులో మరొక గుంపు కూడా ఏర్పడింది. సర్కిల్ ఇన్‌స్పెక్టరు మరల అక్కడికి వెళ్ళి గుంపులను హెచ్చరించారు. గుంపు తోమ కొనిరాగా లాఠీఛార్జీ జరిగింది. ప్రతీకారముగా గుంపులు పోలీసులపై రాళ్లు రువ్వినందున రిజర్వు కాన్‌స్టబుల్ (నెం.5855) గాయపడ్డారు. అంతట సర్కిల్ ఇన్‌స్పెక్టరు గాలిలోకిఅరువదురుసలుకాల్చినాగుంపులోంగలేదు. దానిమీద సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఒక తుపాకీ గుండును ప్రేల్చారు. తత్ఫలితముగా పెంచలపాడు అయ్యన్న గాయపడ్డాడు.

ఈలోగా మరొకముఖ్యశాఖామిచెట్టి చిన్నయ్య దుకాణముపైపడి ధ్వంసము దోపిడీ ప్రారంభించింది. పోలీసులు లాఠిచార్జీ చేశారు. అరుసార్లు గాలిలోకి కాల్చారు గుంపులు రాళ్లురువ్విన ఫలితముగా ఒక సబ్ ఇన్‌స్పెక్టరు, ఒక రిజర్వు కాన్‌స్టబుల్స్, ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. అంతట సర్కిల్ ఇన్‌స్పెక్టరు కాల్పులకు పుత్తరువుచేశారు. అరువదసలు కాల్పులు జరిగాయి. వెంటనే ఇద్దరుచేదిరిపోయారు. మరో నలుగురు గాయపడ్డారు. అప్పుడు గుంపులు చెదిరిపోయాయి. మొదటిసారి కాల్పులలో గుండు దెబ్బతిన్న అయ్యన్న దరిమిలా రాత్రి ఆస్పత్రిలో మరణించాడు.

"మొత్తముమీద ముగ్గురు చనిపోయారు, నలుగురు గాయపడ్డారు. ఒక సబ్‌ఇన్‌స్పెక్టరు, ఇద్దరు రిజర్వు పోలీసులు, ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. గుంతకల్లులో పరిస్థితి నిన్న రాత్రికి మామూలుకు వచ్చింది. ప్రభుత్వ గిడ్డంగిగానైనా, చౌక దుకాణాలపైన గుంపులు దాడిచేయలేదు. కేంద్ర గిడ్డంగివద్ద సాయుధపోలీసు కాపలా వుంచారు. కీలక స్థానాల్లో పోలీసు బృందాలు ఏర్పాటుచేయబడినాయి. ఊరిలో తిరుగుతూ కాపలాకాసే పోలీసులు బృందాలను కూడా ఏర్పాటుచేశారు.

రివిన్యూ డివిజనల్ ఆఫీసరు(అనంతపురం) ముగ్గురు వ్యక్తుల మరణముగూర్చి దర్యాప్తు జరుపుతున్నారు.

ఈలోగా పట్టణంలో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టరు జనరల్ అక్కడికి వెళ్లారని తెలిసింది. గుంతకల్లునుంచి మాకు అందిన సమాచారం ప్రకారం దుకాణాలపై కార్మికులు దాడిచేసినట్లున్నారని నిన్న మధ్యాహ్నంనుంచే అనుమానం తగిలిందట. సంఘటనకు పూర్వం కార్మికగుంపు కాఫీహోటళ్ళపై బడి నానాయాగంచేశారట. కార్మికుల ధోరణి గమనించి, వర్తకులు అంతకితమే తలా కాస్త విరాళాలుగా తీసుకువిస్మయంభరిస్తూ, లాభంలేకుండా ధాన్యంమార్మాలని విశ్వయించుకున్నారని, ఈలోగా వేకార్మికులు తొందరపడి దౌర్జన్యానికి దిగారని తెలిసింది. ఇప్పుడు పట్టంలో నిమిత్తంలేకుండా ధరతగ్గించి ధాన్యాలు అమ్మాలని అనుకొంటున్నారట. పోలీసు కాల్పులు మొదటి ఆట సినిమా అయిపోయే సమయంలో జరిగాయని రెండవ ఆట సినిమా ఆపివేశారని తెలిసింది.

సాహిత్య అకాడమీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27: సాహిత్య అకాడమీ సర్వసభ్య మండలి నేడు రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌ను అకాడమీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

శ్రీ నెహ్రూ మృతికి సంతాపం తెల్పుతూ తీర్మానం చేసింది.

నేటి ఈ మండలి సమావేశానికి ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. శ్రీమతి ఇందిరాగాంధి, ప్రొఫెసర్ హుమయూన్ కబీర్‌లు పాల్గొన్నారు.

గుంతకల్లు లో పోలీసు కాల్పులు

మరికొన్ని వివరాలు: 32 మంది అరెస్టు

హైదరాబాద్, సెప్టెం 28: గుంతకల్లు పట్టణంలో మొన్న కార్మికులు మూడుచోట్ల జిల్లా మార్కెటింగ్ గిడ్డంగులు,అంగళ్లపై బడి లూటీలు జరిపిన సందర్భంగా 32మందిని పోలీసులు అరెస్టుచేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ నిన్న గుంతకల్లు చేరారు. ఆయన అక్కడ మకాంలో వున్నారు.

అనంతపురంనుండి పి. టి. ఐ. విలేఖరి యిలా వ్రాస్తున్నారు: "గుంతకల్లులో మొన్న రాత్రి జిల్లా మార్కెటింగ్ గిడ్డంగులను, ప్రైవేటు గిడ్డంగులను లూటీచేసిన సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పులలో ఇద్దరు చనిపోయారని, 6 మందిగాయపడ్డారని నిన్న యిక్కడి కందిన అధికార వివేదికనుబట్టి తెలుస్తున్నది. సాయుధ రిజర్వు పోలీసులతో పోలీసు సూపరింటెండెంటు, కలెక్టరు హుటాహుటిని గుంతకల్లుకు వెళ్లారు."

పోలీసు కాల్పులలో కాయపడిన ఒకరు దరిమిలా చనిపోయారు.

కాశ్మీర్‌పై పాక్ వాదం

చైనా-జకర్తాల మద్దతు

కరాచీ, సెప్టెంబర్ 27:

కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికార మివ్వాలనే పాకిస్తాన్ కోర్కెను కమ్యూనిస్టు చైనా, ఇండోనేషియన్‌లు బలపరిచినట్లు పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో లాహోర్‌లో పేర్కొన్నారు.

ఆసియా-ఆఫ్రికా సమైక్యవృద్ధి సంస్థ పాకిస్తాన్‌సంఘం వార్షిక సమావేశంలో శ్రీ భుట్టో ప్రసంగిస్తూ కాశ్మీర్‌ప్రజలపట్ల ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలో సామభూతి వృద్ధిచెందుతున్నదన్నారు.

అంగోలా, మొజాంబిక్‌లలో పోర్చుగీస్‌పాలనకు, కాశ్మీర్‌లో భారత్‌పాలనకు భేదం లేదన్నారు.

భారత్‌లో అణ్వస్త్రాలు తయారైతే పాకిస్తాన్ భయపడదనికూడా ఆయన వ్యాఖ్యానించారు.

భారత్ పాకిస్తాన్ అధినాయక సమావేశానికి ప్రతిపదికలు ఏర్పరచేనిమిత్తం విదేశాంగమంత్రుల సమావేశం జరపడానికి భారత్ సమ్మతి తెల్పుతూ వ్రాసిన లేఖ గతవారం నాకు కరాచీలో విదేశాంగశాఖ కార్యాలయంలో అందజెయ్యబడింది. విదేశాంగమంత్రుల చర్చలకు తేదీ ఏదీ సూచించబడలేదు.

పరిపాలనలో జాప్యం నివారణకు కృషి

ఇదివరకటి సంఘాలసిఫార్సులు అమలుజరుపుతున్నట్లు నందా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27: ఇదివరలో ప్రభుత్వం ఆమోదించిన పరిపాలనా సంస్కరణల అమలులో జాప్యం తొలగించడానికి దేశీయాంగశాఖ గట్టి కృషిచేస్తోందని దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా పార్లమెంటు ఇష్టాగోష్ఠి సమాలోచనసంఘంలో చెప్పారు.

ఈ సంఘం నిన్న పరిపాలనా సంస్కరణలపై చర్చ ముగించింది.

పరిపాలనలో జాప్యమే, అవినీతిలాంటి దురాచారాలకు, ఆర్థిక అభివృద్ధి కుంటుపడి పరిపాలనలో ప్రజలు విశ్వాసం కోల్పోవడానికి ముఖ్య కారణమని శ్రీ నందా చెప్పారు.

ఇదివరకు పరిపాలనా సంస్కరణ విషయంలో నియమింపబడిన సంఘాల సిఫార్సులను అమలు జరపడానికి దేశీయాంగశాఖలో పరిపాలనా విభాగం కృషి చేస్తోందని, ఇందువల్ల మంచిఫలితం కనిపించవచ్చని, రాష్ట్రాలలో పరిపాలనా సంబంధమైన మార్పులకు ప్రాంతీయ మండలులను వినియోగించుకోవడం జరుగుతుందని ఆయన విందంచేశారు.

మనదేశంలో కూడా హూవర్ పద్ధతి పరిపాలనసంఘం ఉండటం మంచిదేకాని ఇందువల్ల చాలా ఆలస్యంజరిగే వీలుండటంచేత ఈ సమస్యకు సంబంధించిన జరూరు నివేదికలను త్వరితగతి చూస్తాయని శ్రీ నందా చెప్పాడించారు.

గుంతకల్లులో పోలీసు కాల్పులు

మరికొన్ని వివరాలు: 32 మంది అరెస్టు

హైదరాబాద్, సెప్టెం 28: గుంతకల్లు పట్టణంలో మొన్న కార్మికులు మూడుచోట్ల జిల్లా మార్కెటింగ్ గిడ్డంగులు,అంగళ్లపై బడి లూటీలు జరిపిన సందర్భంగా 32మందిని పోలీసులు అరెస్టుచేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ నిన్న గుంతకల్లు చేరారు. ఆయన అక్కడ మకాంలో వున్నారు.

అనంతపురంనుండి పి. టి. ఐ. విలేఖరి యిలా వ్రాస్తున్నారు: "గుంతకల్లులో మొన్న రాత్రి జిల్లా మార్కెటింగ్ గిడ్డంగులను, ప్రైవేటు గిడ్డంగులను లూటీచేసిన సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పులలో ఇద్దరు చనిపోయారని, 6 మందిగాయపడ్డారని నిన్న యిక్కడి కందిన అధికార వివేదికనుబట్టి తెలుస్తున్నది. సాయుధ రిజర్వు పోలీసులతో పోలీసు సూపరింటెండెంటు, కలెక్టరు హుటాహుటిని గుంతకల్లుకు వెళ్లారు."

పోలీసు కాల్పులలో కాయపడిన ఒకరు దరిమిలా చనిపోయారు.

యు.పి. ఆహారధాన్యాల గిడ్డంగులపై దాడులు

23 మంది వర్తకుల అరెస్టు

లక్నో, సెప్టెం 27: జనకూడి ఆహారధాన్యాలను వెలికి తీయటానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రమంతటా దాడులు జరుపబడినాయి. కొండపల్లాలు మినహా మిగతా అన్నిచోట్లా జిల్లా అధికారులు ఈ దాడులు జరిపారు.

లక్నో, పొరుగుప్రాంతాలలో 34 స్థలాలను సోదాచేసి సుమారు 15,000 మణుగుల గోధుమలను స్వాధీనం చేసుకున్నారు.

కాన్పూరులో 1000 సంచులకన్నా గా ఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకున్నట్టు అక్కడనుండి వార్తవచ్చింది. అందులో దాదాపు సగం సరుకు గోధుమలు. ఈ సందర్భంలో భారత రక్షణ నిబంధనల ననుసరించి ఇరవై ముగ్గురు ప్రముఖ ధాన్యపు వర్తకులను అరెస్టు చేశారు.

11 మంది మేజస్ట్రీటులు పాల్గొన్నారు. దాడిబృందాలు లక్నో పట్టణంలోని తొమ్మిది ప్రాంతాలలో దాదాపు 150 గిడ్డంగులను, గ్రామీణ ప్రాంతాలలో 42 గిడ్డంగులను సోదా చేశాయి.

ప్రభుత్వ నిర్ణయం ఫలితంగా జిల్లా అధికారులు ఈ దాడులు జరిపారని అధికార ప్రతినిధి ఒకరు తెల్పారు. త్వరలో త్వరలో బలగరులోకి తానున్నదున్న దాడులు జరపవలసివిదే అదను అని ఆయన అన్నారు.

ఆర్షసంస్కృతి వ్యాప్తికి దేశవ్యాప్తంగా శాఖలు

తిరుమల తిరుపతి దేవస్థానం పథకంపై మదరాసుకేంద్రం సభలో శ్రీ చంద్రమౌళి వివరణ

మదరాసు, సెప్టెంబరు 27: ఆర్ష సంస్కృతిని ప్రజలలో విరివిగా ప్రచారం కేయటానికి దేశంలోని ప్రధాన కేంద్రాలన్నిటిలోను తిరుమల తిరుపతిదేవస్థానం వారి సమాచారకేంద్రాలను ప్రారంభించాలని ఆలోచిస్తున్నామనీ, అన్నివిధ యాత్రలలోను ఆదర్శప్రాయంగా పనిచేస్తున్న మదరాసు కేంద్ర సలహాసంఘం అధ్యక్షుడు శ్రీ కె. వెంకటస్వామినాయుడు, ఈ కేంద్రాల సమాఖ్యకుగూడా అధ్యక్షుడుగా ఉంటారనీ, తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీ కల్లూరి చంద్రమౌళి నిన్న సాయంత్రం రాయపేటలోని మదరాసుశాఖవద్ద వార్షికోత్సవము, సుప్రభాత బహుమతి ప్రధానోత్సవకార్యక్రమాల సందర్భంలో నీర్వాటుచేయబడిన సభకు అధ్యక్షతవహిస్తూ వెల్లడించారు. ఈక్రిషి జిల్లా స్థాయిలోగూడా జరిగినప్పుడే సత్ఫలితం కలిస్తుందన్నారు.

ప్రార్థనానంతరం, మదరాసుశాఖ సలహా సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకటస్వామి నాయుడు ముఖ్య అతిథికి తదితర ఆహూతులకు స్వాగతం చెప్పుతూ, ఏడుకొండలస్వామి దర్శనానికి వచ్చే లక్షలాది యాత్రికులకు స్వామిదర్శనం అభంతరాయటానికి దేవస్థానం పాలకులు తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ యీ విషయంలో యింకా గట్టికృషి చేయవలసిన అవసరాన్ని గురించి శ్రీ వెంకటస్వామినాయుడు నొక్కి చెప్పారు.

ముఖ్యంగా స్వామిదర్శనాన్ని అపేక్షించి వచ్చే భక్తులను మానవీయ దృక్పథంతోను, మర్యాదమన్నన్నలతోను చూడవలసి ఉన్నదన్నారు.

సుప్రభాత పఠన పోటీలను ప్రవేశపెట్టి పది సంవత్సరాలుగా జరుగుతున్న యీ పోటీలు, ప్రజలలో గొప్ప ఉత్సాహాన్ని రేకెత్తించాయన్నారు.

తరువాత మదరాసు పౌరుల తరపున, మాజీ మేయర్ శ్రీ కమలకన్నన్, శ్రీ చంద్రమౌళికి స్వాగతపత్రం సమర్పించారు.

పిమ్మట తిరుమల తిరుపతి దేవస్థానం మదరాసుశాఖ స్థానిక సలహాసంఘం తరపున గౌరవ కార్యదర్శి శ్రీ సి. నంజివి, వార్షిక వివేదిక చదివారు.

యాత్రికుల అవసరాలు తీర్చటానికి, దేవస్థానపు కార్య కలాపాలను అవేకరంగాల్లో కొనసాగించటానికి మదరాసుశాఖకు స్వంతభవనం ఎంతైనా అవసరమని యీ వివేదికలో నొక్కి చెప్పబడ్డది.

ఈ సంవత్సరం 168 మంది సుప్రభాతపు పోటీలో పాల్గొన్నారు. శ్రీయుతులు కె. వెంకటస్వామి నాయుడు, ఎస్. రామాను జాచారియర్, (రిటైర్డ్ జిల్లా సెషన్స్ జడ్జి), మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ టి. వెంకటాద్రి పతిమణి శ్రీ మతి వెంకటాద్రి న్యాయవిశ్లేషణలుగా వ్యవహరించారు. పోటీ దారులలో 17 గురు ప్రత్యేక బహుమతులు సాధించారు.

శ్రీ చంద్రమౌళి మాట్లాడుతూ భౌతిక శాస్త్రం, వేదశిఖరాగ్రాలను చుంబిస్తున్నంతగా అతిశయించివప్పటికీ, శ్రీ సర్వేశ్వర్యత్రాతుర్ధశక్తులు తాండవిస్తున్నాయనీ స్పర్థము, లంచగొండితనము, పెచ్చరివిహరం చేస్తున్నాయనీ తెలిపారు. భారత్‌యొక్క ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని విస్మరించటంమూలాన్ని విచ్ఛిన్నం చేయటమే అవుతుందన్నారు.

సంకుచితమైన భాషాభేదాలు, కులతత్వాలను పోనాడి, దేశవికాసానికి తోడ్పడగల పద్ధతిలో పరస్పర సహకారాన్ని, సమన్వయాన్ని సాధించాలనే ఉద్దేశ్యంతో ఆర్షసంస్కృతి సమితి స్థాపింపబడ్డదనీ, సాహితీ సంస్కృతులు, లలితకళల అభివృద్ధి ధ్యేయంగా యీసమితి కృషిసాగిస్తున్నదనీ దేవస్థానం మండలి అధ్యక్షుడు చెప్పారు. ఈ సమితి అధ్యర్యాన గణమానం 12 వ తేదీన జరిగిన మహాసభకు దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి కవివండితులాకారులను అహ్వానించి, ఉన్నత స్థాయిలో సన్మానాలు జరిపించామన్నారు. వెయ్యి కాళ మండప పునరుద్ధరణను ప్రస్తావించి, యీ గోష్ఠి భజనలు మొదలుగాగల సంస్కృతి కార్యక్రమం వెలోజులుగా అక్కడనే జరుగుతున్నదనీ యీ కార్యక్రమంక్రింద 2 ఎకరాల కేటాయించామనీ శ్రీ చంద్రమౌళి చెప్పారు.

తరువాత, దేవస్థానం ధర్మకర్తలలో ఒకరైన శ్రీ జె. వి. సోమయాజులు ప్రసంగిస్తూ యాత్రికులకు దేవస్థానంలో రోజుకు 10 గంటలు ధర్శనభాగ్యం లభిస్తుందనీ, కొండమీద 10-15 వేలమందికి, కొండక్రింద మరో అంతమందికి వసతి సదుపాయాలు ఉన్నాయన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానానికి ఏటారు 2 కోట్ల పైచిలుకు ఆదాయము లభిస్తుండగా 40-50 లక్షలు వ్యయము అవుతున్నదన్నారు.

దేశంలోని ప్రధానకేంద్రాలైన బొంబాయి కలకత్తా, ఢిల్లీ, బెంగుళూరు, విజయవాడ, హైదరాబాద్‌లాంటి నగరాల శాఖలను ఉదహరించి యీ శాఖల విస్తృతికి కృషిజరుగుతున్నదనీ మదరాసులో మరొక శాఖను ప్రారంభించటం జరుగుతుందనీ శ్రీ సోమయాజులు తెలిపారు.

పిమ్మట సుప్రభాతసేవాగానంలో బహుమతులు గెల్చుకున్న అభ్యర్థులకందరికీ శ్రీ చంద్రమౌళి కప్పులు, ఇతర బహుమతులు సంపిణీచేశారు.

ప్రథమబహుమతి సాధించిన శ్రీ మతి ఎస్. వి. సుబ్బాపిటి నాదెళ్ళ సంపత్తుచెట్టి ప్రత్యేక బహూకరించబడ్డది.

ద్వితీయబహుమతి శ్రీ మతి నేదవల్లి పి లభించింది.

ఇంకా టి. శ. గోపాల్, టి. జె. రవి శంకర్, పి. ఎస్. రమణి, కృష్ణకుమారి, పద్మావతి, జె. వి. రమణ, (శ్రీ జె. వి. సోమయాజులుగారి కుమారుడు) కె. ఎస్. రంగనాథం, ఆర్. గురువాయూరప్పన్ (ప్రత్యేక బహుమతి) (బాలురు) గాయత్రి, శకుంతల, సీతాలక్ష్మి, హేమలత, టి. వి. మీరా (బాలికలు) ఇంకా పలుమారు బాలబాలికలకు పద్మావతి శ్రీనివాసుల చిత్రపటాలు బహూకరించబడ్డాయి.

న్యాయనిర్ణేతలలో ఒకరైన శ్రీ రామానుజాచార్య పందనసమర్పణ చేశారు. బహుమతి విజేతల సంగీత కార్యక్రమం అనంతరం ఫిల్మ్ ప్రదర్శనతో కార్యక్రమం ఆళారేదిగ సభికులకు ఏడుకొండలస్వామి తీర్థప్రసాదాలు సంపిణీ చేయబడ్డాయి.

వేది మీద అధిరోహించినవారిలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ కమిషనర్ శ్రీ బండి శ్రీహరి రావుగారుడు, ధర్మదాతా ఆంధ్రప్రదేశ్ శ్రీ జి. వి. రాయుడు ఉన్నారు.

కటక్‌లో అల్లర్లు

పోలీసులకు ప్రజలకు ఘర్షణ: 90 మంది అరెస్టు

కటక్, సెప్టెంబరు 27: కటక్ పట్టణంలో పోలీసులకు, ప్రజలకు మధ్య గతరాత్రి, ఇవ్వాళ్ళ పగలు జరిగిన సంఘర్షణలలో 30 మంది పోలీసులతోసహా 60 మంది గాయపడ్డారు. ఒక పోలీసు జీపు తగులబెట్టబడింది.

ఈ ఘర్షణలు పట్టణంలో రాజిపాట్ ప్రాంతంలోను, కాలేజీస్క్వేర్ ప్రాంతంలోను జరిగాయి.

ఇవ్వాళ్ల రాత్రిగూడా ఈ అల్లర్లు చెదురుగా సాగాయి. లాఠీలు పుచ్చుకొని పోలీసులు ఇంకా జనాన్ని తరుముతూనే వున్నారు.

ఇంతవరకు పోలీసులు 90 మందిని అరెస్టు చేశారు.

రేడియోపెట్టె అమ్మకం విషయమై గత అర్ధరాత్రి విద్యార్థులకు, దుకాణదార్లకు మధ్య జరిగిన తగాదా ఇట్లా విపమించింది. జనం రేడియో దుకాణాన్ని నానాపాడుచేశారు. పోలీసులువచ్చి భాష్పవాయు ప్రయోగంచేసి, లాఠిఛార్జీచేసి ఆ వెంటనే పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

అయితే తిరిగి ఈ ఉదయం పరిస్థితి ఉద్రవకరంగా తయారైంది. జనం పోలీసుజీప్‌కు నిప్పంటించారు.

ఇవ్వాళ్ల ఉదయం పోలీసులు 'లా' కాలేజీ హాస్టలుమీద దాడిచేసి 30 మంది విద్యార్థులను కస్టడీలోకి తీసుకున్నారు.

రాజిపాట్, కాలేజీస్క్వేర్ ప్రాంతాలలో గట్టిపోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు ఉన్నతోద్యోగులు ఆ ప్రాంతాలలో తరుచు పర్యటిస్తున్నారు.

మంగళీబాగ్, రైల్వే పోర్టస్టేషన్ ప్రాంతాలలో 144 సెక్షన్ అమలు జరుపబడింది.

పరిస్థితి ఇప్పుడు అదుపులో వున్నట్లు అధికారులు చెబుతున్నారు.

రామచంద్రపురం: ఇబ్రహీం పట్నం

ఉత్తమ పంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 26:

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ పంచాయతీలుగా ర

డాక్టర్ వృత్తి చేయండి!

విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి,గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమాపొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

చిట్ టెండరు నోటీసు

(టెండర్లు అందుకొను గడువు తేదీ పొగింపు)

తేది 7-9-64 గల ఆంధ్రపత్రిక 3 వ పేజీలో ప్రకటింపబడిన టెండరు నోటీసు తాలూకు అన్ని అయిటములకు టెండర్లు అందుకొను కడవటి తేదీని 13-10-64 తేదీ వరకు పొడిగించడమైనది. టెండర్లు అదేదినం (13-10-64) సా॥ 4 గంటలకు తెరువబడును.

ఈ చిట్ టెండరు తాలూకు 2 వ అయిటమునకు టెండరు షెడ్యూళ్ళు తేదీ 5-10-1964 నుండి లభించును. ఇతర షరతులన్నియు మార్పులేక యథా ప్రకారమే వుండగలవు.

(జే. ఎ. ముర్రే)
సూపరింటెండింగ్ ఇంజనీర్/సి&డి., ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు.

ఫోన్: 34739
5-9-259, కింగ్ కోటి రోడ్, హైదరాబాద్-1.ఎ.పి.

తెల్లమచ్చలకు ఉచితవైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము 'SOMRAJU' తెల్లమచ్చలను కొద్ది రోజులలో తొలగించును. సాంఘికసంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్కపాకెట్ ఉచితంగా ఇవ్వబడును. వెంటనే వ్రాయండి.

Shri Nath Chikitsalaya (B)
PO. Katri Sarai (Gaya)

అటవీశాఖ - ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

(చిత్తూరు పడమటి డివిజను)

వేలము నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా —

చిత్తూరు జిల్లా, పశ్చిమ అటవీ శాఖకు సంబంధపడిన రిజర్వు, అన్ రిజర్వు అడవుల లోని చింతపండు, సారవప్ప, తంగేడు చెక్క, బీడి ఆకులు, మంగకాయలు, కాచిగడ్డి రూసా (గ్రాస్), మాన్‌సూన్ గ్రాస్ మరియు చిల్లర ఫల సాయములు చిత్తూరు జిల్లా పడమటి అటవీ శాఖాధికారివలనగాని, వారివలన నియమితులైన వారివలన గాని, చిత్తూరు పడమటి శాఖాధికారి కార్యాలయమున 1964 వ సం॥ అక్టోబరు నెల 19 వ తేది మ॥ 2 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. వివరములను తెలిసికొనగోరువారు చిత్తూరు జిల్లా పడమటి అటవీ శాఖాధికారివలన నేరులోగాని పోస్టు ద్వారాగాని తెలిసికొనవచ్చును.

(సం) ఆర్. ప్రతాప్ బహదూర్,
చిత్తూరు జిల్లా పడమటి అటవీ శాఖాధికారి, చిత్తూరు.

విషాదవార్త

పూజ్యులైన మా తండ్రిగారు శ్రీయుతులు ఓరుగంటి విశ్వనాథంగారు తమ 58 వ ఏట, దీర్ఘ ఉదర వ్యాధికి గురియై, ఈ 24-9-1964 గురువారం సా॥ 4 గంటల వేళ, మమ్మల్ని, మా కుటుంబాన్ని, ఇతర బంధు మిత్రులనూ అపార దుఃఖసాగరంలో ముంచి పరమపదించారని ఎనలేని విచారంతో తెలియజేస్తున్నాము. ఇట్లు

ఓ. మల్లికార్జున్,
ఓ. హరిహరయ్య,
& సోదరీ సోదరులు

చెవుడా?

లేక వినుటకు కష్టపడుచున్నారా

చెవుడు వున్నవారికి అపూర్వ అవకాశము. వారు ఆడియోమీటర్‌ద్వారా పరీక్షించుకొని ఉచితముగా మా సంహోదరుని సంప్రదించి, సరికొత్త హియరింగ్ ఎయిడ్స్ Arphi-Oticon బేంజినుండి యెంచుకొని ఉపయోగించవచ్చును.

మా ముఖ్య సంహోదరుడు శ్రీ కె. ఆర్. రాజగోపాల్ పర్యటించబోవు ప్రదేశములు:

స్థలము	చిరునామా	తేదీ
1. ఏలూరు (ప. గో. జిల్లా)	వసంత మహల్ లాడ్జి, జి. టి. రోడ్‌వద్ద.	1964 అక్టోబరు 1, 2, 3 తేదీలు
2. రాజమండ్రి (తూ.గో. జిల్లా)	శాంతి నివాస్, బోర్డింగ్ & లాడ్జింగ్, మెయిన్ రోడ్.	1964 అక్టోబరు 4, 5, 6 తేదీలు
3. కాకినాడ	రాయల్ ఎం.ఎల్.హోమ్, మెయిన్ రోడ్,	1964 అక్టోబరు 7, 8, 9 తేదీలు

మీ లోపమును సరిచుటకు, సాధారణ జీవితం గడుపుటకు వారు సహాయపడుదురు.

సంప్రదింపు వేళలు: ఉ॥ 8-30 నుండి మ॥ 12-30 గంటల వరకు
మ॥ 2-30 నుండి సా॥ 6-00 గంటల వరకు.
కడపటి దినములలో: ఉ॥ 8-30 నుండి మ॥ 12-30 గంటల వరకే.

ARPHI INCORPORATED,
15/233, Radha Nagar, Madras-44.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.SriRamulu. Phone: Madras:22244 & 21747 Hyderabad: 42703.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
[ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, సెప్టెంబరు 30

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం, 6-45 భక్తిరంజని 7-15 సంకీర్తనం (భక్తి పాటలు) 7-30 టి. ఎస్. రాజరత్నంపిళ్లై: వాద్యస్వరం 7-45 సరస్వతీ రాణీ: తుమ్రి, భజన్ 8-15 బృందగానం 8-30 కె. అనంతరామరావు: వయొలిన్ 9-00 వాతావరణ సూచన.

మ. 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-15 బి వెలె 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం 1-30 ఎల్. రాయన్న: క్లారినెట్ 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన, కన్నడ శ్రోతలకు 2-10 ఉ. వా. 2-20 ఎల్. రాయన్న: క్లారినెట్.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 బి వెలె 7-15 బివలె 7-30 చిత్రకదంబం 8-00 రజనీప్రియ నాటిక 8-30 సుబద్ర సంగీత్: మార్జహాన్ బేగం 8-50 పార్లమెంటులో ఈరోజు 8-55 ఆం. ప్రసంగం 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-50 సంగీత రూపకం (హిందీ) 10-15 బిస్మిల్లాఖాన్: శహనాయ్ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

8-00 ఎ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 కె. అప్పలనాయుడు చెట్టియార్ 12-30 ఎ వలె 1-30 వీణ: 1-40 ఎ వలె 2-10 విజయలక్ష్మి రమణన్.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 8-30 కె. అనంతరామరావు: వయొలిన్ 8-50 ఎ వలె 9-15 చెప్పుకోతగ్గ వార్తలు 9-30 ఎవలె 9-50 విజయలక్ష్మి రమణన్ 10-30 ఎ వలె 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 సుభోదయం 6-45 భక్తిరంజని 6-55 నూక్తిముక్తావళి 7-15 చతురంగం 7-30 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి 8-15 (హైదరాబాద్‌నుండి రిలే).

మ. 12 30 కార్మికుల కార్యక్రమము 1-00 (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 గానసుధ.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 బొమ్మరిల్లు పాటలు 8-00 (హైదరాబాద్‌నుండి రిలే) 8-30 రాగరసం 9-45 లలిత సంగీతం: వి. బి. కనకదుర్గ 10-00 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

6-45 మంగళగానం 7-00 తుదిప్రార్థనల్ 7-30 టి. ఎస్. త్యాగరాజన్ 8-00 మధురగీతం.

(416.7 మీటర్లు)

మ. 1-00 (తిరుచ్చినుండి రిలే) 1-30 గానమంజరి 1-50 గీతమంజరి.

(416.7 మీటర్లు)

సా. 5-30 వాసా కృష్ణమూర్తి: వీణ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-30 పుస్తకసమీక్ష (తమిళం)7-45 తిరుచ్చిలె 8-00 ప్రసంగం (తమిళం) 8-10 వసంతా గోపాలకృష్ణన్ 8-30 తిరువేంద్రం ఎస్. ఎస్ మణిభాగవతార్ 9-30 రూపకం (తమిళం) 9-45 సాహిత్యోపన్యాసం (తమిళం) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ. 6-45 ఎ వలె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ వలె.

(211.3, 41.90 మీ,)

మ. 12-00 కార్మికుల కార్యక్రమము 1-00 కదంబం 1-15 వేణువు.క్లారినెట్ 1-40 గీతమంజరి.

(211.3, 60.98 మీ.)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-35 నాటిక (తమిళం) 6 50 కదంబం 7-15 చిత్రగానం 7-30 తిరువేంద్రం ఎస్. ఎస్. మణి భాగవతార్ 7-45 పుస్తక పరిచయము ధనికొండ హనుమంతరావు 3-00 రజనీప్రియ నాటిక 8-30 ఎ వలె 9-50 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసారసమాప్తి.

మార్కెట్‌ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 28: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	81/85
2. చప్పి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	74/76
4. వనుపు	120/148
5. కందులు:	103/106
6. ఎర్రకందులు (చిన్నవి)	98/100
7. పెసలు:	82/84.00
8. మినుములు:	72/73.00
9. లంకలు	
10. శనగలు	108/110
11. ఉలవలు	72/74.00
12. బొల్లము	65/85.00
13. మిర్చి	170/190
14. చింతపండు	85/100
15. ఉల్లిగడ్డ	31/36
16. గోధుమలు	115/135
17. ఎర్రగోధుమలు	105/110
18. మక్క గోధుమలు	
19. కుసుమలు:	77/78
20. నువ్వులు	140/170.00
21. ఇలాతి వలుక: చిన్నది	115/130.00
22. ఇలాతి పప్పు: పెద్ది	168/170
23. ఆముదాలు:	79/83
24. వత్తి గింజలు:	40/47.00
25. ముంచిమూని(10కి.గ్రా.)	30.00
26. పెద్ద కందిపప్పు:	135/140
27. చిన్న కందిపప్పు	125/130
28. మినపపప్పు:	90.00
29. పెసరపప్పు	113/115
30. శనగపప్పు:	120/130
31.సిరిశనగపప్పు	130.00
32. లంక పప్పు	
33. ధనియాలు	270/280.00
34. ఇలాతికాయ.	45/60

వెండి మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 28 సమ:ద్రాల నాథులుగారు చంద్రయ: వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబర: 42080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 250—00
2. వెండి 10 గ్రాములు రు. 2—60

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, సెప్టెంబరు 28 :

వెండి కిలోగ్రాం	రు. 262.00
వెండి చిల్లరధర (10 గ్రాములు)	రు. 2.66
వేరుశనగ నూనె	
మద్రాస గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలోగ్రాములు రెడి	రు. 258.00
వేరుశెనగ పిండి	
27కిలోగ్రాముల బస్తా	రు. 35.50
ఆముదం	
(100 కిలో గ్రాం) తిరువత్తూరు	రు. 182.00
వేరుశనగకాయలు	
80 కిలోగ్రాం	
బోల్డు	
సుపీరియర్	
కోడైపట్టాణి	రు. 107టు109
కొబ్బరినూనె	
(16.5 కిలోగ్రాం)	
క్వీలన్ యం. యస్.	రు. 49.50
ఆలోన్	రు. 48.50
రాజా	రు. 48.50

ప్రభుత్వ వ్యవస్థలో కమ్యూనిస్టులు చొరబడే బెడద

తమిళనాడు స్వతంత్రపార్టీ హెచ్చరిక: రష్యాతో ఇటీవల చేసుకున్న ఏర్పాటుపై విమర్శ

తిరుచ్చి, సెప్టెంబరు 27: సోవియట్ యూనియన్‌తో ఇటీవల మనదేశం కుదుర్చుకున్న ఒప్పందం (రక్షణ సామగ్రుల సరదరాకు సంబంధించి) మూలంగా 'పరిపాలనా వ్యవస్థలోని అతి ముఖ్యమైన విభాగాలలో కమ్యూనిస్టులు చొరబడేందుకు' దారి ఏర్పడుతుందని హెచ్చరిస్తూ తమిళనాడు స్వతంత్రపార్టీ ద్వితీయమహాసభ నేడు ఇక్కడ ఒకతీర్మానాన్ని ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని స్వతంత్రపార్టీ స్థాపకులు శ్రీ సి. రాజగోపాలాచారి ప్రతిపాదించారు.

స్వర్గీయ ప్రధానమంత్రి నెహ్రూ బొమ్మతో నాణాలు ముద్రించాలని సంకల్పించినందుకు కేంద్రప్రభుత్వాన్ని విమర్శిస్తూ మహాసభ మరొకతీర్మానాన్ని ఆమోదించింది. ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయం కాంగ్రెసు పార్టీ రాజకీయ ప్రచారానికి బాగా ఉపయోగపడుతుందనికూడా తీర్మానం పేర్కొన్నది.

"దేశంలో ఒకరుతరువాత ఒకరుగా ముఖ్యమంత్రులమగూర్చి వెలువడుతున్న అవినీతి అనుమానాలను, అపనిందలను రాష్ట్రపతి దృష్టికితెస్తూ, "పరిపాలనా వ్యవస్థపట్ల ప్రజల విశ్వాసం పునరుద్ధరించేందుకు" కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిందిగా మహాసభ ఆయనను కోరింది.

ప్రస్తుతం ఆహారపరిస్థితి విషమించటం, ధరలు పెరుగుతూండటం కాంగ్రెసుప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి ప్రత్యక్షఫలితాలేనని, "భూమి విషయమైకాంగ్రెసు ప్రభుత్వ విధానంలోనూ, ద్రవ్యోల్బణానికి దారితీస్తున్న దాని ఖర్చులు, లోటు బడ్జెట్ విధానంలోనూ పెద్దపెట్టున మార్పు వస్తేనే ఈ సమస్యలు పరిష్కారం కాగలవనీ, ఆహార పరిస్థితిపై మహాసభ ఆమోదించిన తీర్మానం స్పష్టంచేసింది.

"హిందీ మాతృభాషకాని ప్రజలమీద ఆ భాషను బలవంతంగా రుద్దవద్దని అందుకు సంబంధించిన అధికారులను" కోరాలని మహాసభ తీర్మానించింది.

స్వర్ణ నియంత్రణ ఉత్తర్వును వెంటనే రద్దుచేసి, దానివల్ల దెబ్బతిన్న 10 లక్షల మంది స్వర్ణకారులకు రక్షణ కల్పించాలని మరొక తీర్మానం సూచించింది,

అమ్మకంపన్ను వ్యవహారాలలో గూఢచారి, నిర్మూదాలు పెడుతున్న ఇబ్బందులను నిలువరించి, ఆ వ్యవహారాలలో చిక్కుకున్న ప్రజలకు న్యాయం చేకూర్చాలనికూడా తీర్మానం ప్రభుత్వాన్ని కోరింది.

బర్మా, సింహళం, తదితర చోట్లనుంచి వస్తున్న కాందిశీకులకు సహాయం చేయవలసిందని మహాసభ ఆమోదించిన వేరొకతీర్మానం ప్రజలకు విజ్ఞప్తిచేసింది. ప్రభుత్వం, కాందిశీకుల సంక్షేమాన్ని కాపాడలేకపోయినందుకు, లక్షలాది నిలువగల తమ ఆస్తులను వారు తమ వెంట తెచ్చుకోగలిగేట్లు చేయలేక పోయినందుకు ఈ తీర్మానం విచారం వ్యక్తం చేసింది.

మహారాణి గాయత్రీదేవి ఆశాభావం

"ప్రస్తుత అరిష్టాలనుంచి ప్రజలు బాహాళ్యానికి విముక్తి కలిగించటంలో "స్వతంత్రపార్టీపాత్ర ప్రాముఖ్యాన్ని పార్లమెంటు సభ్యురాలు మహారాణి గాయత్రీదేవి నేడు ఇక్కడ వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో స్వతంత్రపార్టీ "బలమైన ప్రతిపక్షంగా" ఏర్పడగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు.

"పార్లమెంటులో ప్రతిపక్షాలుచేసిన మంచి సూచనలను అధికసంఖ్యాకపక్షం త్రోసిపుచ్చినందువల్లనే ప్రజలు బాధపడవలసి వస్తోంద"ని కూడా శ్రీమతి గాయత్రీదేవి తమిళనాడు స్వతంత్రపార్టీ మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

సైన్సుకాలేజి హాస్టల్‌లో విషాహార ప్రమాదం

విద్యార్థులకు గండం తప్పినట్లు డాక్టర్ ప్రకటన

నాగపూర్, సెప్టెంబరు 28: నిన్న ఇప్పటి ప్రభుత్వము సైన్సుకాలేజీహాస్టలులో విషాహారప్రమాదం ఒకటి సంఘటిల్లింది. హాస్టల్‌లో భోజనంచేసిన 50మంది విద్యార్థులకు దీనిలో దోకులుపట్టుకున్నాయి. వారిని మేయో ఆస్పత్రిలోచేర్చారు. ఇప్పుడు ఆవిద్యార్థులకు ఎటువంటి శ్రమాదములేదని, పొరుగండం గడిచి బయటపడ్డదని ఆ ఆస్పత్రి సివిల్‌సర్జన్ డా. టి. ఎస్. రావు ప్రకటించారు.

హాస్టలులో తయారుచేసిన పదార్థాలవేగాక ఈ విద్యార్థులు నగరంలో ఒక షాపునుంచి కొనుక్కువచ్చిన మిఠాయిగూడా తిన్నట్లు తెలుస్తున్నది.

ఇది విషాదహారప్రమాదమేనని డా. రావు అన్నారు.

అయితే ఈ ఆహారం ఎట్లా విషదిగ్ధమైనదో, వివరంగా పరిశీలించవలసిన అవసరం వున్నదని ఆయన సూచించారు.

ఆస్పత్రిలోచేర్చిన విద్యార్థులలో ఇద్దరికి మాత్రమే "పెలైన్" చికిత్స చేయవలసి వచ్చింది. తక్కిన విద్యార్థులకు స్థితి బాగా వుంది.

ఏ షాపులో మిఠాయిలను ఈవిద్యార్థులు తీసుకున్నారో, ఆ షాపులోని మిఠాయిలను పోలీసులు పరిశీలించుకున్నారు. ఇంతవరకు తయారైవున్న మిఠాయి ద్రవ్యాలను, పరిశీలన పూర్తిఅయ్యేదాకా అమ్మవద్దని దుకాణదారుల్ని ఆదేశించారు.

మదరాసు వార్తలు

"చిన్నలోపాలు": అమ్మకపు పన్ను ఉద్యోగులకు సలహా

మదరాసు, సెప్టెంబరు 27 : వ్యాపారస్థులకు అనవసరమైన అసౌకర్యము, చిక్కులు కలుగకుండా ఉండేటట్లు, సాంకేతికమైన చిన్నచిన్న తప్పులను, లోటుపాట్లను విస్మరించవలసినదిగా వాణిజ్యపు పన్నుల కమీషనర్, అమ్మకపుపన్ను తనిఖీ కేంద్రాల ఉద్యోగులకు సలహాయిచ్చారు.

తనిఖీ కేంద్రాల ఉద్యోగులు, యికమీదట, సరుకులు నిలిపివేతనుగురించిన సమాచారాన్ని ఆ సరుకు యజమానికే సరాసరి తెలియబరచటం జరుగుతుందని, వాణిజ్యపు పన్నుల డిప్యూటీ కమీషనర్, హిందూస్థాన్ వాణిజ్య మండలి విజ్ఞప్తికి యిచ్చిన సమాధానంలో పేర్కొన్నారు.

మదరాసుకు అమోనియా కర్మాగారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27: మదరాసు వద్ద అమోనియా కర్మాగారం ఒకదానిని నెలకొల్పటాన్నిగురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని పెట్రోలియమ్, రసాయనిక ద్రవ్యాల మంత్రి ఆచార్య హుమయూన్‌కబీర్, పార్లమెంటు సంప్రదింపులసంఘ సభ్యులగోష్ఠిలో వెల్లడించారు.

బర్మా నిర్వాసులు

మదరాసు, సెప్టెంబరు 21 : బర్మా భారతీయులజట్లు మరొకటి ఎస్. ఎస్. మహమ్మదీలో యీఆదివారం మదరాసు పోర్టుకు చేరుకున్నారు. బర్మానుంచి యింతవరకు వచ్చిన 13 జట్లలో మొత్తం 180064 మంది నిర్వాసులు ఉన్నారు.

ఆగమసదస్సు సమాప్తి

కాంచీపురం, సెప్టెంబరు 27 : వారం రోజులుగా జరుగుతున్న ఆగమ శిల్పసదస్సు గోష్ఠి, ఉపన్యాసక్రమం రాత్రితో పరిసమాప్తమైంది.

శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్యులవారు కామాక్షిదేవాలయ చరిత్రను తమ పీఠముయొక్క చరిత్రను గురించి ఉపన్యసించారు. శిల్ప, తర్కశాస్త్ర బోధనకు రెండు పాఠశాలలను ప్రారంభించారు. ఇవి పూనమల్లి వద్దగల నజారెత్‌వద్ద ఏర్పాటుపరుతాయి.

శ్రీ భక్తవత్సలం జన్మదినం: సంఘం ఏర్పాటు

మధురై, సెప్టెంబర్ 28 : ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం 67 వ జన్మదినోత్సవాన్ని అక్టోబర్ 9 వ ఘనంగా జరపటానికి ఒక సంఘం ఏర్పాటైంది. ఈ సంఘానికి శ్రీ ఎల్. అలగుసుందరంచెట్టియార్ అధ్యక్షులు.

ఈ ఉత్సవ సందర్భంలో దేవాలయాల్లో పార్థనలు, బీదలకు అన్నదానము, పిల్లల సభలు, సంగీత కార్యక్రమము ఏర్పాటైనాయి.

జంట నగరాలలో ఆహారకల్తీ నిరోధం

అజిత్‌సింగ్ పథకం: రు. 43 వేలు ఖర్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెం 27: జంటనగరాలలో ఆహారకల్తీల నిరోధాన్ని మరింత కట్టుదిట్టంగా అమలుజరిపే నిమిత్తం కాంప్రెహెన్సివ్ కన్సర్వెన్సీ స్కీమ్‌లో అదనపు సిబ్బందిని వేయాలని కమీషనరు శ్రీ అజిత్‌సింగ్ నగరపాలక సంఘానికి ఒకసూచన చేశారు.

ఈ సూచనను ఆమోదిస్తే హైదరాబాదుకు పూర్తికాలపు ఆహార విషయాల ఇన్‌స్పెక్టర్లు 8 మందివుంటారు. వీరు తరుచుదాడులు జరిపి నేరస్తులను పట్టుకుంటారు. పదార్థాలను శ్రద్ధగా పరిశీలన చేసే అధికారులను మరో శద్దరిని జానియరు హోదాలో నియమిస్తే బాగుంటుందనికూడా శ్రీ అజిత్ సింగ్ సలహానిచ్చారు. ఆహారపదార్థాలు, పాలు, నెయ్యి, వంటనూనెలు, నిడివిడిగా పరిశీలించడానికి తగిన సిబ్బందిని వేయాలని కోరారు. సిటీమేజిస్ట్రేట్ల కోర్టులలో రోజూ ప్రాసిక్యూషన్లు నిర్వహించేందుకు ఒక ప్రాసిక్యూటరును ప్రత్యేకంగా కాంప్రెహెన్సివ్‌కుగానునియమించాలని సిఫార్సుచేశారు.

ఈ పథకం మొత్తానికి సుమారు రు. 43 వేలు ఏటా ఖర్చవుతుంది. ఇప్పటివరకు అధికారులకు జుల్మానాలు వగైరాల రూపేన ఏటా రు. 13 వేలు వస్తున్నది. కొత్తపద్ధతివల్ల కనీసం రు. 30 వేలు రాగలదని కమీషనరు ఆశించారు.

గోదావరి పొంగు తగ్గుతున్న వైనం

రాజమండ్రి, సెప్టెంబరు 28: గోదావరి పొంగు తగ్గడం ప్రారంభమైనది. నిన్న ఉదయం 9 గంటలకు ధవళేశ్వరంవద్ద ఆనకట్టపై నీటిమట్టము 9 అడుగులు. రైల్వే బ్రిడ్జివద్ద 54.4 అడుగులు. 24 గంటల కాలములో గోదావరి నీటిమట్టము 2.4 అడుగులు తగ్గింది.

క్రీడారంగం

డేవిస్‌కప్ టెన్నిస్:

ఆస్ట్రేలియా, అమెరికాలు సమఉజ్జీ: రాల్‌స్టన్ పైస్టోలే గెలుపు

క్లీవ్‌లెండ్, సెప్టెంబరు 28 : నిన్న యిక్కడి జరిగిన డేవిస్ కప్ టెన్నిస్ ఛాలెంజిరౌండ్ పోటీలో ఆస్ట్రేలియా ఆటగాడు ఫ్రెడ్‌స్టోలే, అమెరికాకు చెందిన టెన్నిస్ రాల్‌స్టన్‌ను 7-5, 6-3, 3-6, 9-11, 6-4 గేముల తేడాతో ఓడించాడు.

ఇంకా మిగిలిఉన్న ఆఖరు మ్యాచి ఒక్కటే చక్‌మెకిన్లీ (అమెరికా), రాయ్ ఎమర్సన్ (ఆస్ట్రేలియా)ల మధ్య నేడు జరుగుతుంది. ఈపోటీతో ఛాంపియన్‌షిప్ నిర్ణయింపబడుతుంది.

దక్షిణ వియత్నామ్‌పై భారత్ గెలుపు

జపాన్‌చే ఓటమి: ఏషియన్ టేబుల్ టెన్నిస్ పోటీలు

సియోల్, సెప్టెం 27: వేడిక్కడ జరిగిన ఏషియన్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో భారత్, దక్షిణ వియత్నామ్‌ను 5-3 న్యూనీలతో ఓడించింది.

అయితే తరువాత జరిగిన యింకొకమ్యాచిలో భారతదేశం, జపాన్‌చేతుల్లో 5-0 మ్యాచీలలో ఓడిపోయింది.

జపాన్ స్త్రీల బిరుదును దక్కించుకొని, బాలుర, బాలికల బిరుదులను సంపాదించింది.

పురుషుల బిరుదుగూడా జపాన్‌కే లభించగల సూచన లున్నాయి.

మదరాస్ బాడ్మింటన్ అసోసియేషన్

మదరాసు, సెప్టెం 28: విన్న నెహ్రూ స్టేడియమ్‌వద్ద జరిగిన మదరాసురాష్ట్ర బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ వార్షిక సర్వ ప్రతినిధి సమావేశంలో శ్రీ సి. రామస్వామి తిరిగి అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

కార్యవర్గానికి ఎన్నిక అయిన మరో ఎనిమిదిమంది సభ్యుల్లో శ్రీ బి. ఎస్. గోవిందరాజులు నాయుడు ఉన్నారు.

సూర్యనారాయణ నాయకత్వం

మదరాసు, సెప్టెంబరు 28 : నేటినుంచి కొలంబోలో జరగనున్న ఇన్విటేషన్‌బాస్కెట్ బాల్ టూర్నమెంటులో ఆడే మదరాసు జట్టుకు కె. సూర్యనారాయణ కెప్టెన్‌గా నిర్ణయించబడ్డారు.

జాతీయ ఈత పోటీల్లో కొత్తరికార్డు స్థాపన

జైపూర్, సెప్టెంబరు 27 : 21 వ జాతీయ జలక్రీడల ఛాంపియన్‌షిప్ పోటీలలో నేడు ఆఖరురోజున స్త్రీల 100 మీటర్ల ఫ్రీస్టైల్ పోటీలో బొంబాయికిచెందిన వెరా విసికా ఒకేక రికార్డు స్థాపించింది.

విసికా, 1947 నాటి 1 నిముషము 18 6 సెకండ్ల రికార్డు స్థానే 1 నిముషము 17.5 సెకండ్లతో కొత్తరికార్డు నెలకొల్పింది.

విద్యావిషయములు

హోమియోపతి పోస్టు ద్వారా చదివి, ఎం.డి.హెచ్. డిప్లొమాపొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. గవర్నమెంటు రిజిస్ట్రేషన్ కూడ ఏర్పాటుచేయబడినది. వ్రాయండి: HIND HOMOEOPATHIC COLLEGE, (A.M.) SONEPAT. (PB.).

రిజిస్టర్డు చితకూట కొండమూలిక

21-10-64 పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరంతో)తినికుంటేఉబ్బసం,లొమ్ముపడిశం, దగ్గు, వూపిరాడకపోవటం మొదలైన వనినివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot,U.P.

తెలుగులో కొత్తకాటేజి ఇండస్ట్రీస్‌పుస్తకం

దీనిలో వివిధ చిన్నతరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13/- ఇంగ్లీషులో రు.12-50పోస్టేజి రు.1-61

COTTAGE INDUSTRY (AN-38)
P.B. 1262, Jumna Road, Delhi.

మంచి పుస్తకాలు

ఉత్కృష్ట పుస్తకములు: ప్రత్యేకంగా నమ్మించే కొన్నిపేరు లున్నవిధిలున్న కొన్ని పుస్తకం వెల రూ. 3-50 చిత్రమిత్రులు: పరిమళాలు, బిలాస పద్యములు,విధవ మందులు ఎస్పీ రకాలు సులభంగా చేసే మార్గాలు వెల రూ. 3-50 క్షేమేంద్ర కథాస్రవంతులు: మిరాబాయ్‌పద్యములతితిరిగి వెంటనే తెలుసుకొనగలరు కాగ్రంథనిక కాలుసూత్రాలు రూ.3-50. బోస్టుఖర్చులుబిలం.శ్రీంధ చద్రగుప్తుడ్రామ్ మీకు కావలసినవి తి.పేపోస్టులో పంపబడును

దేశసేవ ప్రచురణలు,ఏలూరు.ఆంధ్ర

ఇంగ్లీషు — తెలుగు నిఘంటువు

తెలుగు డిపార్ట్‌మెంటు

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయము తిరుపతి

No. 24960-D2/63 తేది21-9-64

సి.పి.బ్రౌన్ ఇంగ్లీషు తెలుగు డిక్షనరీ

డాక్టర్ సి. పి. బ్రౌన్ వ్రాసిన ఇంగ్లీషు తెలుగు డిక్షనరీ ప్రతి తమవద్దయుండి, దానిని అమ్ముటకు సంసిద్ధులైనవారు తాము కోరు ధరను తెలుపుచూ ఈ క్రింది చిరునామాకు వ్రాయవలయును.

రిజిస్ట్రార్,
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయము, తిరుపతి